


# వైభవంగా కొనసాగుతున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు



2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 03, ఏప్రిల్ 2025 | 16 పేజీలు





# సీఎం రాకకు.. సర్వం సిద్ధం

**భద్రాచలం, ప్రభాతవార్త :** శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి భద్రాచలానికి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా అన్ని శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు విజయవంతంపై శాఖల వారీగా ఆయన సమీక్షించారు.

**మూడు ప్రదేశాల్లో హెలీప్యాడ్లకు ఏర్పాట్లు**

2లో..

- భక్తులకు ఇబ్బందులు కలగకుండా శ్రీరామనవమి ఉత్సవాల ఏర్పాట్లు
- అధికారులు సమన్వయంతో బాధ్యతగా విధులు నిర్వర్తించాలి
- భక్తులకు అందుబాటులో లడ్డూ, తలంబ్రాల ప్రత్యేక కౌంటర్లు
- గోదావరి స్నాన ఘట్టాల వద్ద పకడ్బందీగా రక్షణ చర్యలు
- నిర్లక్ష్యం వహించే అధికారులపై వేటు తప్పదు
- ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్, కలెక్టర్ జితేష్ వీ.పాటిల్



సాగు భూమిలో బౌండ్రీ పిల్లర్లు

2 లో..

# అడవి.. దొంగలు

## వందల కోట్ల ఖరీదైన ఆర్ఎఫ్ భూములు స్వాహా

- కోనసీమను మరిపిస్తున్న వ్యవసాయం
- యథేచ్ఛగా బోర్లు-విద్యుత్ కనెక్షన్లు
- భూ దోపిడీలో అధికారులున్నారా
- విషయం తెలిసి ఉలిక్కిపడ్డ యంత్రాంగం
- గార్డుల ఉరుకులు పరుగులు
- పదేళ్ళుగా ప్రభుత్వం ఏం చేస్తున్నది
- పోడు పట్టాల ముసుగులేశారా
- జిల్లా హెడ్‌ని సంప్రదించమన్న సిసిఎఫ్ కార్యాలయం
- తక్షణ చర్యలుంటాయన్న ఎఫ్‌డిఓ
- ఎస్‌టి కమీషన్‌కి ఫిర్యాదు చేస్తున్న గిరిజన సంఘాలు

పూసుగుంట ఇసుక వ్యవహారం మరువకముందే., అశ్వారావుపేట మండల అటవీశాఖ నిర్వాకం ఆలస్యంగా వెలుగు చూసింది. దాదాపు 200 ఎకరాల పైచిలుకు రిజర్వ్‌ఫారెస్ట్ భూమిని కొందరు భూస్వాములు చేజిక్కించుని దర్జాగా సాగు చేస్తున్నారు. వీటివిలువ కోట్లల్లో ఉంటుందనేది ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వినాయకపురం చిలకలగండి అమ్మవారి ఆలయానికి పడమటి భాగంలో ఈ దోపిడీ గడచిన పదేళ్ళుగా నిర్భయంగా, నిర్విఘ్నంగా సాగుతున్నట్లు బహిర్గతమైంది. భద్రాచలం-అశ్వారావుపేట ప్రధాన ఆర్అండ్‌బి రహదారికి అతిసమీపంలోనే ఇంత దారుణం జరుగుతున్నా., నేటిదాకా సంబంధిత యంత్రాంగం చేతులుముడుచుక్కూర్చోవడానికి కారణాలేంటో అనే దానిపై ఇప్పుడు అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అశ్వారావుపేట-ప్రభాతవార్త





**చర్చలకు మేం రెడీ..**

# గన్‌డౌన్‌కు సిద్ధం

- సానుకూల వాతావరణం కల్పించాలి
- కాల్పుల విరమణకు విరామం ప్రకటిస్తాం..
- బలగాలను బ్యారల్‌కే పరిమితం చేయాలి
- కొత్త క్యాంపుల నిర్మాణాలను నిలిపివేయాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి
- మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట పత్రికలకు సంచలన లేఖ విడుదల

**చర్ల : ఏప్రిల్ 2, ( ప్రభాతవార్త ) :** దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా 15 నెలల కాలంలో కేంద్ర రాష్ట్ర బలగాలు విశృత కూబింగ్ చేస్తూ నక్సల్స్ ఏరివేత కు ఉపక్రమించాయి.2026 మార్చి 30 కల్లా నక్సల్స్ రహిత భారత్ ను చూస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన విషయం విదితమే.హోంశాఖ అదేశాలతో నక్సల్స్ ఏరివేతకు భద్రతా బలగాలు మరింత దూకుడును

2లో...



16వ పేజీలో...

# కల్తీ... కల్తీ..

- హోటళ్ళు, రెస్టారెంట్లపై కరువైన అధికారులు నిఘా
- జోరుగా కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు
- ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు

కొత్తగూడెం, ప్రభాతవార్త:

# సీఎం రాకకు సర్వం సిద్ధం

### (మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వైభవోపేతంగా ఎక్కడా లేని విధంగా సీతారాముల వారి కళ్యాణం జరిగేటువంటి పవిత్ర స్థలం మన భద్రాచలం పుణ్యక్షేత్రమని అన్నారు. ఈ క్షేత్రంలో కొన్ని దశాబ్దాల తరబడి సీతారాముల వారి కళ్యాణం ఆనవాయితీగా జరుగుతున్నదని తెలిపారు. కళ్యాణమహోత్సవాన్ని ప్రత్యేకంగా కానీ పరోక్షంగా వీక్షించిన భక్తులకు ఎంతో పుణ్యం వస్తుందని వేదాల్లో చెప్పడం జరిగిందని అన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయిలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీరు, చలువ పందిళ్లు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఫాగ్ మిస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించేందుకు 26 సెక్టార్లు ఏర్పాటుతో పాటు ప్రతి సెక్టార్ లో ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేడుకలకు విచ్చేయు భక్తులకు స్వామి వారి కళ్యాణ వేడుకలు వీక్షించి జన్మ జన్మల పుణ్యాన్ని పొందేలా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించు కొని దేవస్థానం తరపున మార్చి 30 నుండి ఏప్రిల్ 12 వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయని, కళ్యాణం జరిగే ముందు రోజు స్వామివారి ఎదుర్కోళ్ల కార్యక్రమం ఉంటుందని, భక్తుల సౌకర్యార్థం 75 ఆన్లైన్లో టికెట్లు అందుబాటులో ఉంచామని, భక్తులకు లడ్డు ప్రసాదంతో పాటు మహా ప్రసాదం కూడా అందించడానికి ప్రణాళికలు రూపొందించామని, తలంబ్రాల కౌంటర్లు 80 వరకు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఆర్టీసీ బస్సులో భక్తులకు కేజీ చొప్పున తలంబ్రాలు అందిస్తున్నామని, సేవల ద్వారా ఆర్టీసీ, పోస్ట్ ఆఫీస్ ద్వారా బుక్ చేసుకున్న వారికి ఇండియన్ ప్రకారం అందిస్తామని అన్నారు. సీఎం రాక కోసం మూడు హెలిప్యాడ్లను సిద్ధం చేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా అక్కడ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కళ్యాణం మరియు పట్టాభిషేకం జరిగే రెండు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, జనరేటర్ ను కూడా మిథిలా స్టేడియంలో అందుబాటులో ఉంచుకుంటున్నామని, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా భక్తులకు, పార్కింగ్ ఏరియాలలో మరియు సెక్టార్లలో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నామని, గ్రామపంచాయతీ ద్వారా శానిటేషన్ తో పాటు భద్రాచలంలోని 25 పాయింట్లు మంచినీటి సౌకర్యంతో పాటు, 15చోట్ల 162 టాయిలెట్లు, మూడు మొబైల్ టాయిలెట్లు ఏర్పాట్లు చేశామని, 560 మంది సిబ్బంది అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేశామని, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాల్స్, 20 మంది గజ ఈతగాళ్లను, రిస్క్ బోట్స్ 15, గోదావరిలో ప్రమాద సూచికలను ఏర్పాట్లు చేసి ప్రజలు ఎవ్వరు గోదావరి లోపల వెళ్లకుండా ప్రత్యేక నిగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా భద్రాచలం పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో కళ్యాణం జరుగు ప్రదేశాలలో ఆరు ఫైరింజన్లు ఏర్పాట్లు చేస్తున్నామని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా భద్రాచలం, పర్ణశాల, హెలిపాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలలో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, 05 అంబులెన్సులు, 30 మంది ఫీల్డ్ స్టాఫ్, ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఐసీయూ 24 గంటలు పని చేసే అంబులెన్స్ తో పాటు ఓఆర్ఎస్ పాకెట్లు అన్ని జబ్బులకు మందులు అందుబాటులో ఉంచుతున్నామని, ఎక్సైజ్ శాఖ ద్వారా 6, 7 తేదీలలో బార్ షాపులు మరియు బెల్టు షాపులు అన్నింటిని క్లోజ్ చేస్తామని, నాలుగు చోట్ల మొబైల్ చెక్పోస్టులు ఏర్పాటు చేసి గట్టిగా పెడుతున్నామని అన్నారు. అధికారులు భక్తులు మాత్రమే స్వామి వారి కళ్యాణం వీక్షించే విధంగా చూడాలని, కుటుంబ సభ్యులకు గానీ, బంధువులకు గాని ప్రాధాన్యత ఇవ్వకూడదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జేసి వేణుగోపాల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడవి దొంగలు

### (మొదటి పేజీ తరువాయి..)

ప్రస్తుతం ఆ ప్రాంతం కోనసీమని మరిపించేంతగా ఆధునిక వ్యవసాయం అభివృద్ధి చెందింది. కొందరు శ్రీమంతులు వీటిని చెరపట్టి.,అందులో బోర్లు తదనుగుణంగా విద్యుత్ కనెక్షన్లు యదేచ్ఛగా పొందినట్లు కంటికి కనిపిస్తున్న నగ్నసత్యం. గుట్టలకు గుట్టలనే తొలిచిపారేశారు. ఒక్కో భూస్వామి 20నుంచి 40 ఎకరాలను సొంతం చేసుకుని దర్జా వెలగబెడుతు న్నారట. వినాయకపురం కాలనీ పడమటి భాగం నుంచి అమ్మవారి ఆలయం వెనుకభాగం మీదుగా జమ్మిగూడెం వెళ్ళే మార్గమిది. దమ్మపేట అటవీరేంజి పరిధిలోని కొత్తమామిళ్ళవారిగూడెం బీటు వారు ఈ సంపదను కాపాడాల్సి ఉన్నది. మరి ఏం జరిగిందో.,ఎందుకు వదిలేశారో తెలియడంలేదుగానీ, అసలు ఆవైపుగా కన్నెత్తిచూసిన దాఖలాలు కనిపించవు. ఇప్పుడైనా.,దారి విషయంలో ఓ మహిళకు ఎదురైన సమస్య క్రమంలో ఇంత పెద్ద వ్యవహారం బహిర్గతమైంది. నిర్విఘ్నంగా ఇక్కడ చట్టాల ఉల్లంఘన జరిగింది. విచ్చలవిడితనం పేట్రేగిపోయింది. కేంద్ర రిజర్వ్ ఫారెస్ట్ కఠిన నిబంధనలన్నింటికీ నిప్పెట్టిమరీ అటవీభూమి చదునుచేసి పారేసి పట్టాభూముల మాదిరి సొంతం చేసుకున్నారు. ఇందులో బోర్లు ఎలా వేశారో.,ఏ రికార్డు ఆధారంతో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పొందారో లోతుగా విచారణ జరిపితే తప్ప తెలియదు.

### యంత్రాంగమే నివ్వెరపోయిందా

నాల్గురోజుల క్రితం వ్యవహారం బయటపడినట్లు అశ్వారావుపేట అటవీరేంజి అధికారి ప్రబాతవార్తకు చెప్పారు. ఈప్రాంతం భౌతికంగా దమ్మపేట రేంజి వారిదైనందున విషయాన్ని అక్కడికి తెలియజేశామని ఆయన అన్నారు. సంబంధిత ఎఫ్బిఓ బి.మోహన్ తో కూడా ప్రభాతవార్త మాట్లాడింది. ఆయన ఏమంటారంటే తనకు ఫిర్యాదు అందగా ఫీల్డ్విజిట్ చేసి, నివేదికని తనపైని అధికారులకు పంపామని చెప్పారు. ఓ గార్డు సయింతం ఇక్కడ సాగు చేస్తున్నారంటూ వస్తున్న ఆరోపణల్లో వాస్తవాలేంటో కూడా శాఖాపర విచారణలో మాత్రమే తేలాలి. ఏదిఏమైనా ఇంతపెద్దమొత్తంలో అనధికారిక "డిఫారెస్టేషన్" తో యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడ్డట్లు వార్తలు వచ్చాయి.

### పోడు పట్టాలేమైనా అడ్డుపెట్టారా

ఇంత ధైర్యంగా ఇంత పెద్దఎత్తున ఆర్గనైజ్డ్గా అటవీభూమిలో నిశ్చింతగా వ్యవసాయం చేస్తున్నారంటే ఏదో ధీమా ఉండిఉండాలనే వాదన కూడా ఉన్నది. పోడు పట్టాలను అడ్డుపెట్టుకుని కొందరు శ్రీమంతులు కవులు పేరిట కబ్జా చేశారా అనేది కూడా అనుమానమే. ఒకవేళ అదే నిజమైనా అసలు ఈ భూముల్లో పట్టాలు పొందిన లబ్ధిదారులెవరు ? ఆర్ఓఎఫ్ఆర్ ఏక్ట్-2006 ప్రకారం వీళ్ళకున్న అర్హతటేంటి ? నిజంగా అర్హులే అయి పట్టాలు పొందిఉంటే ఇప్పుడు అటవీశాఖ కొత్తగా పరుగులు ఎందుకు పెడుతున్నది ? పోడు పట్టాలున్నాయని అధికారులు ధైర్యంగా ఎందుకు చెప్పలేకపోతున్నారు ? ఒకవేళ పోడు పట్టాలే ఉండి ఉంటే సాగుభూముల మధ్యలో "అటవీశాఖ వారి బౌండ్రీ పిల్లర్స్" ఇప్పటికీ ఎందుకు తొలగించలేదు ? అనే ప్రశ్నలు కుప్పలుతెప్పలుగా పుట్టుకొస్తున్నాయి. ఏ ఆధారమూ లేకుండా ఇలా వందలాది ఎకరాలను దోచేసుకుంటే మాత్రం ఇది చాలా పెద్దకుంభ కోణం అవుతుంది. విషయాలు అధికారిక విచారణలో బయటపడాలి. అప్పటి దాకా అన్నీ ప్రశ్నలు అనుమానాలుగానే ఉండిపోతాయి.

### స్పందించిన సిసిఎఫ్

హైద్రాబాద్లోని ఛీఫ్కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వారితో కూడా ప్రబాతవార్త ఈ విషయాని పంచుకున్నది. పెద్దఎత్తున అడవుల్ని నరికేసి వ్యవసాయం చేస్తున్నారని చెప్పగా కార్యాలయం అధికారులు స్పందించారు. జిల్లా యంత్రాంగానికి సమాచారం ఇవ్వవలసిందిగా వారు సూచించారు. దరిమిలా భద్రాద్రికొత్తగూడెం జిల్లా అటవీ అధికారి (ఎఫ్డిఓ) దామోదరరెడ్డి కూడా ఈ విషయంమీద సానుకూలంగా మెసేజ్ చేశారు. తప్పకుండా చర్యలు చేపడతామని ఆయన పేర్కొనడం గమనార్హం. చూద్దాం ఏమవుతుందో.,వ్యవహారం ఏ మలుపు తిరుగుతుందో. కొన్ని గిరిజన సంఘాలవారు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జటోత్హుస్సేన్ కి ఫిర్యాదు చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఆయన ఈ మధ్యన ఇక్కడికి వచ్చిన సందర్భంగా ఇలాంటి అక్రమాలపై అప్రమత్తంగా ఉండాలంటూ అటవీశాఖని హెచ్చరించిన క్రమంలో తాజా సంఘటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

# గన్డౌన్కు సిద్ధం

### (మొదటి పేజీ తరువాయి..)

ప్రదర్శిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వంతో చర్చలకు తాము సిద్ధమే అని సానుకూల వాతావరణం కల్పిస్తే కాల్పుల విరమణ ప్రకటిస్తామని మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట పత్రికలకు సంచలన లేఖ విడుదల చేసారు. వాస్తవానికి లేఖ మార్చి 28 న విడుదల చేసినా కాస్తా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..

**-అభయ్ పేరిట విడుదలైన లేఖ సారాంశం..**

చత్తీస్గఢ్ లో జరుగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టు బేషరతుగా కాల్పు లవిరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలని అనే అంశంపై మార్చి 24న హైదరాబాద్ లో శాంతి చర్చల కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈనాటి పరిస్థితిలో శాంతి చర్చల కమిటీ ఏర్పాటును శాంతి కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడాన్ని మేము స్వాగతిస్తున్నామని శాంతి చర్చల పట్ల మా వైఖరిని తెలియజేస్తున్నామని అన్నారు.

**-చర్చలపై గతంలోనే స్పందించాం**

2024 జనవరిలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం, విప్లవోద్యమ రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఖగార్ఖి పేరుతో విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్రాల ప్రజలపై ప్రతిఘాతక యుద్ధాన్ని ప్రారంభించాయి. ఆ సమయంలో ప్రజల్ని మోసగించడానికి ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి హోంమంత్రి విజయ్ శర్మ ఖిమా ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపడానికి సిద్ధమే మావోయిస్టులు చర్చలకు రావాలిఖి అని పదే పదే ప్రకటనలు చేసాడు. ఆ సందర్భంగా మా పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మీడియా ప్రతినిధి కామ్రేడ్ వికల్ప్ రెండు సార్లు మా పార్టీ శాంతి చర్చలకు సిద్ధమేనని తెలియజేసాడు. శాంతి చర్చల కోసం సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయడం కోసం ఖికగార్ఖి పేరుతో ఆదివాసీ ప్రజానీకంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని, బస్తర్ ప్రాంతంలో మోహరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వసాయుధ బలగాలను బ్యారక్ లకే పరిమితం చేయాలని, సాయుధ బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటును నిలిపివేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదన చేసాడు. ఈ ప్రతిపాదన పట్ల స్పందించకుండా, జవాబు ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత 15 నెలలుగా విప్లవోద్యమ ప్రభావి తరాష్ట్రాలన్నింటా, ముఖ్యంగా ఛత్తీస్ గఢ్ లో ప్రతిఘాతక ఖికగార్ఖి యుద్ధాన్ని తీవ్రంగా కొనసాగిస్తున్నాయి. ఈ యుద్ధంలో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 400కు పైబడిన సంఖ్యలో మా పార్టీ నాయకులను, కార్యకర్తలను, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యానికి చెందిన వివిధ స్థాయి లకమాండర్లు సభ్యులను, సాధారణ ఆదివాసీ ప్రజానీకాన్ని హత్య చేసాయి. ఇందులో అధిక సంఖ్యలో సాధారణ ఆదివాసీ ప్రజలు హ త్యచేయబడ్డారు. విప్లవోద్యమ ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయుధ బలగాలు వేలాది మందిని అరెస్టులు చేసి అక్రమ కేసులు బనాయించి జైళ్లపాలు చేసారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకం ప్రకారమే సాధారణ ప్రజానీకాన్ని హత్య చేస్తున్నాయి. చుట్టివేసి చంపివేసే (కార్డన్ అండ్ కిల్) ఆపరేషన్లలో చిక్కుకుంటున్న మా పార్టీకి, పీ.ఎల్.జీ.ఏ.కు చెందిన నిరాయుధ సభ్యులను, గాయపడి శత్రు సాయుధ బలగాలకు చిక్కిన సభ్యులను అమానవీ యచిత్రహిం సలకు గురిచేసి హత్య చేస్తున్నాయి. మహిళా కామ్రేడ్స్ ను సామూహిక అత్యాచారాలు చేసి హత్య చేస్తున్నాయి. అందుకే ఈ యుద్ధాన్ని నరసంహారం (జీనోసైడ్) అంటున్నాం. ఈ యుద్ధంలో కేంద్ర ప్రభుత్వం కమాండో బలగాల ముసుగులో భారత సైన్యాన్ని మోహరించింది. విప్లవోద్యమ ప్రాంతాన్ని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించకుండానే అంతర్గత భద్రత కోసం సైన్యాన్ని ఉపయోగించడం రాజ్యాంగ వ్యతిరేకం. కల్లోలి తప్రాంతాలుగా ప్రకటించి గానీ, ప్రకటించక గానీ స్వంత దేశ ప్రజలపై సైన్యాన్ని ఉపయోగించడం రాజ్యాంగపు మౌలిక భావనలకే వ్యతిరేకం అన్నారు. మతమైనారిటీలపై వివక్షతను రాజ్యాంగబద్ధం చేస్తుంది. సమాఖ్య వ్యవస్థను నాశనం చేసి నియంతృత్వ కేం ద్రప్రభుత్వాన్ని (ఆటోక్రటిక్ యూనిటరీ స్టేట్ ను) నిర్మిస్తుంది. విప్లవోద్యమ ప్రాంతాల్లో ఆదివాసీ యువతి యువకులను సాయుధ బలగాల్లో భర్తీ చేసుకుని వారిచేతనే ఆదివాసులను హత్యలు చేయిస్తున్నాయి ఇది ఎంతవరకు న్యాయం అన్నారు. ఈ స్థితిలో ప్రజల ప్రయోజనాల కోసం మేము ఎప్పుడైనా శాంతి చర్చలకు సిద్ధమే. అందుకే శాంతి చర్చల కోసం సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందు ప్రతిపాదన చేస్తున్నాం. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కగార్ పేరుతో ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలీ), ఒడిశా, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో చేస్తున్న హత్యకాండలను, నరసంహారాన్ని (జీనోసైడ్)ను నిలిపివేయాలని, సాయుధ బలగాల కొత్త క్యాంపుల ఏర్పాటును ఆపివేయాలని ప్రతిపాదిస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందిస్తే మేం తక్షణమే కాల్పుల విరమణ ప్రకటిస్తాం. మేము చేస్తున్న ఈ ప్రతిపాదనల ఆధారంగా శాంతి చర్చల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుక రావాలని శాంతి చర్చల కమిటీకి, దేశంలోని ప్రజాపక్ష మేధావులకు, రచయితలకు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులకు, హక్కుల సంఘాలకు, ఆదివాసీ, దళి తసంఘాలకు, విద్యార్థియువజనులకు, పర్యావరణ కార్యకర్తలకు తదితరులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. శాంతి చర్చల కోసం కేంద్ర, రా ష్ట్రప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా దేశవ్యాప్తంగా అన్ని పట్టణాల్లో గ్రామాల్లో యూనివర్సిటీల్లో ప్రచారం నిర్వహించాలని అభయ్ పేరిట పత్రికలు విడుదలైన లేఖలో పేర్కొని ఉంది.

# వైభవంగా కొనసాగుతున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మార్చి 30వ తేదీన ఉగాది సందర్భంగా ఋత్విక్వరణం, రక్షాబంధనం, స్వన తిరుమంజనం, మృత్సంగ్రహణం వంటి క్రతువులతో ప్రారంభమైన శ్రీస్వామి వారి శ్రీరామనవమి తిరుకళ్యాణబ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతు న్నాయి. ఈ తరుణంలో ఏప్రిల్2వ తేదీ బుధవారం అర్చకస్వాములు గరుధపటమండల లేఖనం, కుండ, కలశ, యాగశాల, అలంకరణాదులు వంటి క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం శ్రీస్వామి వారి తిరువీధి సేవలో భాగంగా సార్వభౌమవాహనంపై స్వామి వారిని ఆశీనులను చేసి తిరువీధి సేవ నిర్వహించారు. ఈ తిరువీధి సేవలో శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి వారి పాల్గొని స్వామి వారిని సేవించారు. కాగా బ్రహ్మోత్సవాలలో భాగంగా గరుధధ్వజపలలేఖనం, గరుధధ్వజపటావిష్కరణ, గరుధధ్వజాధివాసం వంటి క్రతువులు వైభవంగా జరగనున్నాయి.

# కానిస్టేబుల్ బలవన్మరణం

**క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**

విధి నిర్వహణలో పోలీస్ కానిస్టేబుల్ బండి కృష్ణ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని పోలీస్ అసోసియేషన్ కమిటీ నివాళులర్పించింది, ఖమ్మం పందిళ్ళపల్లి గూడ్స్ రైలు కింద పడి ఆత్మచేసుకున్న కానిస్టేబుల్ స్వగ్రామం వైరా మండలం రెబ్బవరం లో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు, 2009 బ్యాచ్ కానిస్టేబుల్ ప్రస్తుతం నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు, మృతుడికి భార్య ఇరువురు పిల్లలు కలరు, ఆత్మచు గల కారణాలు మాత్రం తెలియడం లేదనీ రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఏ సత్యనారాయణ రెడ్డి తెలిపారు, ఇదిలా ఉండగా



మృతదేహాన్ని పోలీస్ అసోసియేషన్ ఆర్గనైజర్ సెక్రెటరీ ఎం వెంకటేశ్వర్లు. ఎస్సై ,పి , సంతోష్ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించికుటుంబ సభ్యులను ఓదార్చారు, తోటి పోలీస్ సిబ్బంది సహచర అసోసియేషన్ నాయకులు మృతుని కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం అందజేశారు,

## యాంటీ డ్రగ్ పోస్టర్ ఆవిష్కరణ

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 2 – ప్రభాతవార్త:**




మండల పరిధిలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ పోస్టర్ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే వణిజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మత్తు పదార్థాలు వారిని ఇట్ల బోధ చేశారు కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు యాంటీ డ్రగ్స్ మీద అవగాహన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణచంద్రరావు వివరించారు. కోఆర్డినేటర్ డాక్టర్ బి వెంకన్న, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ విద్యా ప్రవీణ, డాక్టర్ సుస్మిత, రజిని, అనురాధ, అంజనాదేవి. డాక్టర్ సునీత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశంలో సన్న బియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ..

### - చరిత్రలో మిగిలిపోనున్న పథకం: ఎమ్మెల్యే

**సత్తుపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

దేశంలో ఏ రాష్ట్రంలో అమలు గాని పేదలకు ఉచితంగా ఇచ్చే సన్నబియ్యాన్ని తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఈ పథకాన్ని అమలు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని శ్రీనివాస టాకీస్ 5వ నంబర్ రేషన్ దుకాణంలో బుధవారం ఉచిత సన్నబియ్యం పథకాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు సంవత్సరాది ఉగాది నుండి ప్రయోగాత్మకంగా ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ ఇతర పేద కుటుంబాల వారికి ఉచితంగా సన్నబియ్యం నెలకి మనిషికి ఆరు కేజీల చొప్పున అందించే బృహత్ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వం చరిత్ర కెక్కిందని ఆమె అన్నారు. దేశ చరిత్రలో ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో అమలు చేయలేనటువంటి ఈ ఉచిత సన్నబియ్యం పథకాన్ని ఆర్థిక వ్యవస్థ బాగో లేకపోయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతో పేదలకు ఈ సన్న బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా అందించాలని తలంపుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద అన్నారు. ఈ పథకాన్ని రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క పేద కుటుంబం లబ్ధి పొందుతూ పేదలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆమె అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాత్రమే కాదు... ప్రజలు కష్టాలు తెలుసుకొని మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నది అని తెలిపారు... తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రివర్యులు బట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు , రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడుస్తుందని ఎమ్మెల్యే రాగమయి అన్నారు .మొన్న పామాయిల్ ఫ్యాక్టరి శంకుస్థాపన చేసుకున్నాం.. త్వరలో రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి జిల్లా మంత్రులు ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ సత్తుపల్లి ప్రభుత్వం ఆసుపత్రి కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం జరుగుతుంది అని ఆమె తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ గారడీ మాటలు, అబద్ధపు మాటలు ప్రజలు ఎవరు నమ్మకండి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు చూస్తూనే వున్నాము... అర్హులు కు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందుతాయి అని ఆమె అన్నారు. కార్పొరేషన్ ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువత కు ఆర్థిక సహాయం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని ఎమ్మెల్యే తెలిపారు. సన్న బియ్యం ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సందర్భంగా పేద, మధ్య తరగతి కుటుంబాల్లో సంతోషం చూస్తున్నాము... ప్రజలు గుండెల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలుస్తాయి అని డాక్టర్ రాగమయి తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తాసిల్దార్ యోగేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ కె నరసింహ చల్లగుండ్ల నరసింహారావు గాదె చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గురు జూదర్లను అదుపులోకి తీసుకున్న పోలీస్‌లు

**తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**

జూదం ఆడుతున్న స్థావరంపై ఎస్సై బి.కొండలరావు ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పట్టుకుని, ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ. 27,800ల నగదు స్వాధీనం చేసుకున్నారు. రెడ్డిగూడెంలోని పాత పాఠశాలకు సమీపంలో జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకోగా ఇద్దరు పరారయ్యారని, వారి వద్ద నుండి రూ. 27,800ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## రాయపూడి కృష్ణారావును పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



**తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**

రెడ్డిగూడెం ఫీల్డ్ అసిస్టెంట్ రాయపూడి కృష్ణారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా బుధవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె కృష్ణారావు ఇంటికి వెళ్ళి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆమె వెంట దుండేటి వీరారెడ్డి, బండి బాలశౌరి, మర్సకట్ల బాబురావు, తాళ్ళ జోసేఫ్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌కు గ్రూప్ 1లో ఉద్యోగం రావడం అభినందనీయం

### - జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్షులు యనమద్ది వెంకటేశ్వర్లు (వైవి)

**తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త**




గ్రూప్ 1 ఉద్యోగం పొందిన సీహెచ్. రాహుల్ తల్లాడ ప్రతిష్ఠ పెంచేలా పనిచేయాలని జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్షులు యనమద్ది వెంకటేశ్వర్లు (వైవి) కోరారు. బుధవారం తల్లాడలో ఏన్కూరు మండల పీఆర్‌టీయూ అధ్యక్షులు చింతా రాజు కుమారుడు అయిన రాహుల్ ఇటీవల గ్రూప్ 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించడంతో యనమద్ది ఆధ్వర్యంలో పిఆర్‌టియూ జిల్లా కమిటి రాహుల్‌ను, తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌కు గ్రూప్ 1లో ఉద్యోగం రావడం పీఆర్‌టీయూ సంఘానికి గుర్తింపు లభించినట్లయిందని, తండ్రిలాగే కుమారుడు కూడా ఉద్యోగంలో రాణించాలని కోరారు. రాహుల్‌కు ఉద్యోగం రావడం పీఆర్‌టీయూ కుటుంబ సభ్యులకు వచ్చినట్లుగా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు విజయ్, అమృత కుమార్, రత్న కుమార్, పి. వెంకటేశ్వరరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, వెంకన్న, కుసుమ, నాగేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.


## నేరాలు-దారుణాలు

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**ముదిగొండ ప్రభాతవార్త :**



మండల పరిధిలోని వల్లపురం గ్రామ సమీపంలోని మున్నేరు వాగులు గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వివరాల్లోకి వెళితే వల్లపురం గ్రామంలో ని స్మశాన వాటిక పక్క నుండి వెళ్లే దారిలో మున్నేరు నాది లో ఒక మధ్య వయసు ఉన్న మృతదేహం నీటిలో తేలి ఉండడంతో అటుగా వెళుతున్న స్థానికులు గమనించారు. వెంటనే ముదిగొండ పోలీసులకు సమాచారం ఇవ్వగా ముదిగొండ సీఐ ఓ. మురళి,ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన వ్యక్తి శరీరంపై నేవీ బ్లూ కలర్ పాంటు, నలుపు రంగు చొక్కా ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం తరలించారు. మృతుడికి సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే ముదిగొండ పోలీస్ స్టేషన్ ఈ కింద నెంబర్లకు ఫోన్ చేసి 8712659139, ఎస్సై ఫోన్ నెంబర్ 8712566722, సమాచారం అందించమని సిఐ మురళి తెలిపారు.



## పొలం పనులకు వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

### - ట్రాక్టర్ నడుపుతున్న ఓనర్ కృష్ణారెడ్డి మృతి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన వగిడిపాటి కృష్ణారెడ్డి (45) అనే వ్యక్తి బుధవారం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు కృష్ణారెడ్డి పొలం పనుల నిమిత్తం ట్రాక్టర్ పై వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా కొట్టింది. దీంతో అతనికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం కుటుంబ సభ్యులు ప్రమాదం జరిగిన స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో గల మార్చురీకి తరలించడం జరిగింది. తన భర్త ట్రాక్టర్ను నడుపుతూ వేగాన్ని అదుపు చేయలేక తనకు తానుగా ట్రాక్టర్ తో సహ పడిపోయి రక్త గాయాలపాలై చనిపోయాడని మృతుడు వెంకటకృష్ణారెడ్డి భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

# సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు సమస్యపై కేంద్రం పై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకొని అ ఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని,ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కేంద్రంతో,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీరామనవమికి భద్రాచలం విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు కేంద్ర బిజెపి మంత్రులు భద్రాచలం పట్టణ సమస్యలపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. నిరాహార దీక్షను లైన్స్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్ రామలింగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏజె రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భద్రాచలం పట్ల కక్షపూరిత ధోరణితో ఉన్నదని, గత 10 ఏండ్ల క్రితం పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలం నియోజకవర్గం లోని 4 మండలాలను ఆంధ్రలో కలిపి తీవ్ర అన్యాయం చేసిందని, నేడు భద్రాచలం పట్టణాన్ని పోలవరంలో ముంచేందుకు పోలవరం ఎత్తు పెంచి నిర్మాణం



చేసుకునే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అనుమతులు ఇచ్చి, నిధులు కేటాయించడం దారుణమని అన్నారు. భద్రాచలం పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో రీ సర్వే చేసి నిర్దిష్ట అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో కలిపిన 5 పంచాయతీలను తెలంగాణలో కలపడానికి కృషి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని,ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి గారు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తోనూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తోనూ చర్చించేందుకు సత్వరమే కార్యాచరణ ప్రకటించాలని అన్నారు. రామాలయం అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, కరకట్ట ఇరువైపులా ఎత్తు పెంచి పొడిగించేందుకు ఇంజనీరింగ్ నిపుణులతో అంచనాలు వేసి కావలసిన నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సుభాష్ నగర్ కాలనీ వైపు కరకట్ట పొడిగింపు నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.నాలుగు రాష్ట్రాలకు కేంద్రంగా భద్రాచలం పట్టణంలో ఉన్న ఏరియా హాస్పిటల్ ను సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ గా అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం రాముని జపం చేస్తున్న బిజెపి ప్రభుత్వం దక్షిణ అయోధ్యగా పిలవబడుతున్న భద్రాచలం పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని ఆయన దుయ్యబట్టారు. భద్రాచలం రామాలయాన్ని రామాయణం సర్క్యూట్ లో చేర్చాలని, భద్రాచలం కు రైల్వే లైన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సా రెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, యు జ్యోతి, ఎస్ డి ఫిరోజ్, జీవనజ్యోతి, చాట్ల శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, దనకొండ రాఘవయ్య, కుంజ శ్రీనివాస్, చుక్క మాధవరావు, శాఖ కార్యదర్శులు సీత, కాకా రమణ, పుణ్యవతి, జి నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




## దేవాదాయ శాఖ కమీషనర్‌కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



ఈనెల 6, 7వ తేదీలలో భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్స వాల వేడుకలకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడానికి భద్రాచలం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం నాడు కలిసి స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్స వమునకు జరుగుతున్న ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ను దేవదాయ శాఖ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారుల సహకారముతో స్వామివారి కల్యాణ మహోత్సవం పట్టాభిషేకం ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కమిషనర్ కు వివరించారు.

## సన్న బియ్యాన్ని లబ్దిదారులు వినియోగించుకోవాలి

### -తహసీల్దార్ ముజాహిద్

*బూర్గంపహాడ్, ఏప్రిల్ 3,ప్రభాత వార్త:*



రాష్ట్ర ప్రభుత్వం పేదవాడికి సన్న బియ్యం అందించాలని సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తహసీల్దార్ ముజాహిద్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలోని రేషన్ పాప్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వయంగా లబ్దిదారులకు సన్న బియ్యం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని వినియోగించుకుని నిరుపేదలు లబ్ది పొందాలని కోరారు. పేదలకు సన్న బియ్యంతో కడుపు నింపాలనే మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ బాలాజీ, స్థానికులు, లబ్దిదారులు పాల్గొన్నారు

## రైతు కృష్ణారెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రైతు పగటిపాటి కృష్ణారెడ్డి పొలానికి వెళ్తుండగా ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మాజీ జడ్పిటిసి అన్నే సత్యనారాయణ మూర్తి (సత్యాలు), మండల నాయకులు కుంజ శ్రీనివాసరావు, పోడియం సుబ్బారావు, బొల్లి శేఖర్, మోతుకూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు..

## మొరంపల్లి బంజర సంత వేలం రూ.33.5 లక్షలు

*బూర్గం పహాడ్ ,ఏప్రిల్3, ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ లో డిఎల్పిఓ సుధీర్ ఆధ్వర్యంలో పశువుల వారపు సంత బహిరంగ వేలం పాటను బుధవారం నిర్వహించారు. ఈ వేలంలో టేకులపల్లి మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన బానోత్ రవీందర్ రూ.33 లక్షల 50 వేలకు కైవసం చేసుకున్నారు. ముందుగా ఆరుగురు డిపాజిట్ చేయగా 28 లక్షల ప్రభుత్వ సూచించిన రేటుకు పాట ప్రారంభం కాగా నిదానంగా 33 లక్షల 50 వేలకు పాటకు ముగింపు జరిగింది. అనంతరం పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బందెల దొడ్డి 3500 కు మరి కుంట గ్రామానికి చెందిన పోడియం వేణు పాటను కైవసం చేసుకున్నారు. 2026 మార్చి 31కి పాట గడువు ముగియనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పంచాయతీకి సంత వేలం పాట కు వచ్చే ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి ఖర్చు పెడతామని సంతలో కూడా మోలిక వసతులు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవాని, సోంపల్లి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పంచాయతీ గుమస్తా రాజేష్, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కమిటీ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

*సారపాక ,ఏప్రిల్ 3,ప్రభాత వార్త:*

సారపాక పరిధిలోని గాంధీనగర్ లో ఇస్రం శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో సారపాక గాంధీనగర్ రాజీవ్ నగర్ విజయనగర్ ఉమ్మడి కాలనీ అంబేద్కర్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో బహుజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని రానున్న ఏప్రిల్ 14 తేదీన ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని గాంధీనగర్ సారపాక లో ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు . బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను ఆయన త్యాగాన్ని రానున్న భవిష్యత్తు తరాలకు అందించాలని బృహత్తర కార్యదీక్షను పూనుకొని దానిలో భాగంగానే గాంధీనగర్ సారపాకలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆరడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించాలని తీర్మానించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. గాంధీనగర్ రాజీవ్ నగర్విజయనగర్ ఉమ్మడి కాలనీల అంబేద్కర్ నూతన కమిటీ కన్వీనర్ ఇరుకు ఈశ్వరరావు కో.కన్వీనర్ లుగా కేసుపాక నరసింహారావు, తుమ్మల కిరణ్ , పేరాల శ్రీనివాసరావు.. ప్రధాన కార్యదర్శి ఇస్రం శ్రీనివాసరావు, వలదాసు సాలయ్య.. కార్యదర్శులు రావులపల్లి ఈశ్వరయ్య, సూదిపాక పున్నం , ఇల్లంగి లాలయ్య , రేవూరి ఈశ్వర్ , గార్లపాటి శంకర్ సభ్యులు గాడిద రాంబాబు, గంటా మల్లికార్జున్ , కాకాటి కొండయ్య , కేసుపాక శ్రీకాంత్ , కొండ్రు వాసు , కౌలూరి పెద్ద వీరయ్య , రావులపల్లి శ్రీను, సూదిపాక ఈశ్వర్ , గంటా నరసింహారావు , కుసంపల్లి శంకర్ , కోటమర్తి శ్రీనివాసు.. కేసుపాక రమేష్, చల్ల గోపయ్య , మోదుగు రమేష్ , ఇనపనూరి గోపి , కోట రమేష్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో వాగ్ధానాలు చేసి రాష్ట్ర ప్రజలను మోసపూరిత మాటలతో మాయ చేసి ప్రభుత్వం ఏదైనా ఉందంటే అంటే అది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ అన్నారు. బుధవారం దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులని సీఎంని చేస్తానని, దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తానని మోసం చేసిందని, రైతులకు రుణమాఫీ చేస్తానని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కెసిఆర్ నేడు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిపై, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కుడుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా అన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు (అబ్బులు), భద్రాచలం నియోజకవర్గ సేవాదలలు అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి,సత్యనారాయణ, గడ్డం బాలాజీ, కోడి చంటి, ఎడ్ల శంకర్, అయపు రెడ్డి, శ్రీధర్, కొండపల్లి నరేంద్ర, అల్లాడి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీయూ భూములను అమ్మకుండా నిలుపుదల చేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



గత కొద్ది రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 1500 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్ కంపెనీలకు అమ్మడం కోసం 400 ఎకరాలను అమ్మడాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా అక్కడ విద్యార్థి సంఘాలు గత కొద్ది రోజులు నుండి ఉద్యమం చేస్తున్న వారికి మద్దతుగా నిరసన కార్యక్రమం చేయడం జరుగుతుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శాంతియుతంగా సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడే విధంగా ఉద్యమాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అక్రమ అరెస్టులు దాడులు చేసి జైల్లో పెట్టిన వారిని వెంటనే విడుదల చేయాలని, అప్పులు ఉన్నాయని అభివృద్ధి పేరు చెప్పి కార్పొరేట్లకు అమ్మాలని చూస్తున్నారని, అమ్మితే ఊరుకునేది లేదని అన్నారు. భూములు కాపాడే విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఏకం కావలసినటువంటి అవసరం ఉందని ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, మండల సభ్యులు మర్మం సమ్మక్క,సరియం ప్రసాద్, ప్రసాద్ ,కొర్స నాగరాజు, కల్లూరి వీరభద్ర, కల్లూరి శ్రీను, శ్రీరాములు, లక్ష్మి, విష్ణు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వనమా స్థాయిని మించి మాట్లాడుతున్నారు

- నాలుగు అడుగులు వేయలేని... నాలుగు మాటలు మాట్లాడలేని వనమా సీఎంపై విమర్శలు చేయడం విడ్డూరం
- ఆయన కొడుకు అక్రమాలకు కుటుంబాలే బలయ్యాయి
- హెచ్‌సీయూ భూముల విషయంలో తప్పుడు ప్రచారం తగదు
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ

కొత్తగూడెం, ఏప్రిల్ 2 – ప్రభాతవార్త:

కంచె గచ్చిబౌలిలో అంతర్జాతీయ సంస్థలు తెచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిఎం రేవంతర్ రెడ్డి ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ అన్నారు. కొంత మంది రాజకీయ కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీలో ఇంచు భూమిని సైతం ముట్టుకోమని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. చుంచుపల్లి మండలంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్ధాల మీద బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని ప్రభుత్వం లాగేసుకుంటున్నట్లు దుష్ప్రచారం జరుగుతోందని, వాస్తవాలు ప్రజలకు తెలియాలని స్పష్టం చేశారు. 2004లో 400ఎకరాలను ఐఎంజీ భారత్‌కు అప్పటి ప్రభుత్వం అప్పగించిందని, దానికి బదులుగా అప్పటి ప్రభుత్వం గోపన్‌పల్లిలోని 397 ఎకరాలు హెచ్‌సియుకి ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లీ రావుకు చెందిన ఐఎంజీ భారత్ అనే ఫ్రాడ్ కంపెనీకి ఇచ్చిన భూ



ఒప్పందాన్ని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. ఆ సంస్థ కోర్టుకు వెళ్లగా ప్రజల ఆస్తి ప్రజలకే ఉండాలని ప్రభుత్వం పోరాటం చేసిందన్నారు. సిఎం రేవంత్ ప్రభుత్వం కొట్లాడి కేసు గెలిచిందని వెల్లడించారు. బిఆర్ఎస్ నాయకుడు వనమా స్థాయి మరిచి మాట్లాడుతున్నారని, రౌడీలు ఎవరో తెలుసని, అవినీతి, అక్రమాలకు పాల్పడ వాళ్ళ గురించి ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. దళితబంధు పేరిట రాంబంధువుగా మారి అమాయక దళిత ప్రజలను మోసం చేసిన చరిత్ర మీదని విమర్శించారు. కొడుకు అక్రమాలకు కుటుంబాలే బలయ్యాయని, కాంగ్రెస్ భిక్షతోనే నేడు ఈ స్థాయిలో ఉన్నారని మరవకూడదని హితవు పలికారు. సరిగ్గా నాలుగు అడుగులు నడవలేరు, నాలుగు మాటలు మాట్లాడలేని స్థితిలో ఉన్న మనమా సిఎం రేవంత్ రెడ్డి పై వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందంటూ ఎద్దేవ చేశారు. ఇక మీద కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవిప్రసన్న, రైల్వే బోర్డు మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి, మండే హనుమంతరావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, నియోజకవర్గ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విధినిర్వహణలోనే కాదు... సమాజ సేవలో కూడా ఉద్యోగులు ముందుంటారు

- కొత్తగూడెం ఎస్ఈ మహేందర్

కొత్తగూడెం, ఏప్రిల్ 2 – ప్రభాతవార్త:

సామాజిక బాధ్యతలో భాగంగా విద్యుత్ ఉద్యోగులు తమ విధి నిర్వహణతో పాటుగా సమాజ సేవలోనూ ముందుంటున్నారని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహెందర్ తెలిపారు. ఉద్యోగులు ప్రతి నెల తమ జీతంలో నుంచి సమర్థవంతంగా నిర్వహిస్తున్న శాంతి వెల్ఫేర్ అసోసియేషన్(దివ్యాంగుల పాఠశాల), పాల్వంచ అనే స్వచ్ఛంధ సంస్థకు రూ. 20,000 ఆర్థిక విరాళాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నెల ఈ విరాళం వారి ఖాతాకు నేరుగా జమ చేయుట ద్వారా మానసిక వికలాంగులకు, వృద్దులకు, అనాధలకు, వితంతువులకు మొదలగు వారికి చేతనైన సహాయం అందిస్తున్నామని అన్నారు. టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రోత్సాహంతో స్వచ్ఛందంగా ప్రతి ఒక్క ఉద్యోగి ముందుకు వచ్చి వీలైనంత సహాయం అందించడం ఎంతో సంతృప్తి ఇస్తుందని చెప్పారు. ప్రతి నెల వారిని ఆర్థికంగా ఆదుకోవడం వలన వారికి ఎంతో కొంత మేరకు సహాయం



అందుతున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులుగా ప్రతి ఇంట్లో వెలుగుల ప్రసారం అందిస్తున్నట్లు సహాయాన్ని ఆశిస్తున్నటువంటి వారి జీవితాల్లో కూడా వెలుగులు నింపుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు. మా వంతుగా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలనే సంకల్పంతో చేస్తున్న ఈ మంచి ప్రయత్నం, భవిషత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా మారుతుందని నమ్ముతున్నామన్నారు.

# జూలూరుపాడు లో వ్యవసాయ మార్కెట్‌ను నెలకొల్పాలని ఎంఎల్ఏ కి వినతి

జూలూరుపాడు, ఏప్రిల్ 2 – ప్రభాతవార్త:



మండల కేంద్రంలో శాశ్వత వ్యవసాయ మార్కెట్ను నెలకొల్పాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయకక్కి వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం మండల కార్యదర్శి వల్లోజి రమేష్ మాట్లాడుతూ... శాశ్వత మార్కెట్ లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. గతంలో ప్రభుత్వం 10 ఎకరాల స్థలం కూడా మార్కెట్ కోసం కేటాయించిందని మార్కెట్ స్థలంలో శాశ్వత మార్కెటు నెలకొల్పి రైతులని ఆదుకోవాలని వారన్నారు ఇక్కడ మార్కెట్ లేకపోవడం వలన బినామీలు తక్కువ రేటుకు కొనుగోలు చేసుకుని ఎక్కువ లాభాలు హరిస్తున్నారు కావున 35 వేల పైగా జనాభా కలిగిన ఈ మండలంలో శాశ్వత మార్కెట్ అవసరమని వారన్నారు ఈ వ్యవసాయ మార్కెట్ నెలకొల్పకపోతే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ దశల వారి ఆందోళన చేస్తుందని వారు ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈ నెల చివరి వరకు మార్కెట్ ఏర్పాటయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోపి, కల్తీ బాబు, సీతయ్య, సురేష్, జాటోత్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సీయూ భూముల వేలాన్ని వెంటనే నిలిపి వేయాలి

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు

జూలూరుపాడు, ఏప్రిల్ 2 – ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆదాయం కోసం విద్యార్థుల భవిష్యత్తును ఆగం చేయవద్దని, హెచ్‌సీయూ ప్రతిష్టను దెబ్బ తీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, ప్రభుత్వ తీరుపై వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీయూ భూములను అమ్మాలని అనుకోవడం దుర్మార్గమైన చర్యయని, భూముల అమ్మకం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. వర్సిటీ ప్రాంగణంలో జేసీబీలతో చెట్లను కూల్చివేసి నేలను చదును చేసేందుకు పాల్పడ్డారని, అడ్డువచ్చిన విద్యార్థులపై ఇష్టారాజ్యంగా దాడులు చేయడంపై దారుణమన్నారు. వేలం వేయాలనే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని లేదంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# బాధ్యతలు చేపట్టిన సీఎంవోకు ఘన సన్మానం

కొత్తగూడెం, ఏప్రిల్ 2 – ప్రభాతవార్త:





సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం బిఎంఎస్ తరఫున నూతనంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంవో)గా పదోన్నతి పొందిన డాక్టర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్‌కు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం సాయంత్రం సింగరేణి మెయిన్ హాస్పిటల్, కార్పొరేట్ కార్యాలయంలో బిఎంఎస్ నాయకత్వంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ పి.మాధవ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... డాక్టర్ కిరణ్ కుమార్ ఒక అనుభవజ్ఞుడైన వైద్యుడు మాత్రమే కాకుండా, కార్మికులకు అంకిత భావంతో సేవలందించే అడ్మినిస్ట్రేటర్ అని ప్రశంసించారు. సింగరేణి హాస్పిటళ్లలో మెరుగైన వైద్య సేవలు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు, నాణ్యమైన ఔషధాల అందుబాటు వంటి అంశాలలో ఆయన కీలక భూమిక పోషించాలని ఆకాంక్షిస్తూ, బిఎంఎస్ యూనియన్ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పవన్ కుమార్, కేంద్ర ఉపాధ్యక్షులు బి. రాంసింగ్, కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవి. కృష్ణా రెడ్డి, కార్యదర్శి ఉట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# సిల్టుతో పేరుకుపోయిన డ్రైనేజీలు

రుద్రంపూర్, ఏప్రిల్ 2 – ప్రభాతవార్త:



మండలంలోని పెనగడప పంచాయతీ శివారు మూలుగూడెంలో నూతనంగా సైడ్ డ్రైనేజీలో సిల్టుతో నిండిపోయాయి. సింగరేణి దత్తత గ్రామంలోని రోడ్డుకు ఇరువైపులా తీసిన సైడ్ కాల్వలు దుస్థితి మరింత దయనీయంగా మారింది. అధికారులకు తెలిపినా వారు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో ఇలానే ఉంటే రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, అధికారులు చొరవ చూపాలని గిరిజన గ్రామస్తులు కోరుతున్నారు.

# అందరి భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్..

**- రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

చంద్రుగొండ ప్రభాతవార్త :

చంద్రుగోండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో అశ్వరావుపేట ఎమ్మెల్యే ఎమ్మెల్యే జారె ఆదినారాయణ .. ..జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మండల ఇంచార్జ్ వీరాపురం రామలక్ష్మణ్ రావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు కేశబోయిన నరసింహ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారం గోవింద రెడ్డి,జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు,అంకిరెడ్డి కృష్ణారెడ్డి ,జిల్లా నాయకులు బొజ్యా నాయక్ సారేపల్లి శేఖర్ నల్లమోతురమణ తుమ్మలపల్లి సురేష్, సంకా శంకర్, బడుగు శంకర్, దారావత్ రామారావు, కిసరి కిరణ్ కుమార్ రెడ్డి, ఎండి రసూల్ ,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బడుగు కృష్ణవేణి, ఇస్లావత్ రుక్మిణి లంక విజయలక్ష్మి ,బీసీ సెల్ మండల అధ్యక్షులు అంతటి రామకృష్ణ, సేవాదళ్ నియోజకవర్గం కార్యదర్శి ఫజల్ బక్స్ , సేవా దళ్ మండల అధ్యక్షులుబుంగా శ్రీను మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అన్వర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి మహేష్ , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బొర్రా సురేష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు వసీం పాషా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సిహెచ్ రాములు, నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చీకటి శ్రీనివాసరావు, చంద్రుగొండ మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బడుగు వెంకటేష్ (చిన్ని) మరియు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.. మొదట అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించి మహాత్మా గాంధీ గారి విగ్రహం వరకు పాదయాత్ర ముగించారు అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు,వీరాపురం రామలక్ష్మణ్ రావు మాట్లాడుతూ అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి



ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమాన పరుస్తున్నాయని మండిపడ్డారు..పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు.. రాజ్యాంగ విలువలను కాపాడడానికి ప్రజల హక్కులను పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా అన్ని పట్టణాలు గ్రామాలలో సామాజిక న్యాయం ఐక్యత కల్పించే ప్రధాన ఉద్దేశంతో సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర చేయాలని ఏఐసిసి నిర్ణయించిందన్నారు.. కావున గ్రామ గ్రామాన ఈ పాదయాత్ర చేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలోను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం సాక్షిగా కాంగ్రెస్ వర్గ పోరు బట్టబయలు





**- ఎమ్మెల్యే జారే ముందే దిగజారుతున్న మండల నాయకత్వం**

**- పార్టీలో కలిసి ఉన్న... కడుపులో కత్తులు నూరుచున్న వైనం...**

**- జారే జాగ్రత్త పడకపోతే మండలం చేజారిపోయే ప్రమాదం ఉన్నట్లు కొందరు సీనియర్ నాయకులు హెచ్చరికలు**

చంద్రుగొండ ప్రభాతవార్త :

మండలంలోని అధికార పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్గ పోరు బట్టబయలు అయినట్లు తెలుస్తుంది. వితర పార్టీలో నుండి వచ్చిన కొందరు సీనియర్ నాయకులు మధ్య సాగిన వర్గ పోరు వల్ల మండలంలోని పార్టీ పరువు తీసేలా ఒకరిపై మరొకరు కేసులు పెట్టుకుని పోలీస్ స్టేషన్కి చేరుకున్న ఘటనలు పలు ఉన్నాయి. దీంతో మండలంలోని గ్రామస్థాయిలో ఉన్న చోట నాయకులు అయోమయంలో పడ్డారు. ఏ నాయకుడుతో ఉంటే ఏమి జరుగుతుందో అని మండలంలో జరుగుతున్న వర్గ పోరుపై స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయినట్లు తెలుస్తుంది. దీంతో ఎమ్మెల్యే గత రెండు మూడు నెలల క్రితం ఇరువర్గాలను ఓ వేదికపై కూర్చోపెట్టి ఇరు వర్గాలకు నచ్చ చెప్పి ఇరు వర్గాలను కలిపిన వారు మాత్రం ఎడ ముఖంతో పెడ ముఖంతో మండలంలోని ఎవరి నాయకత్వంలో వారే మండలంలో పేదలకు దానధర్మాలు చేస్తూ పై నాయకుల దృష్టిలో పడేందుకు పడరాని పాట్లు పడుచున్నారు. దీంతో మండలంలో పాత కాంగ్రెస్ అనే నాయకులు పరిస్థితి మరి అధ్వానంగా మారిపోయి మమ్మల్ని పట్టించుకునే నాయకుడే కరువయ్యారని, ఇతర పార్టీ నుంచి వచ్చిన వారి పెత్తనంతో మేము ఎప్పటినుండో పార్టీని నమ్ముకుని ఉన్న సీనియర్ల సైతం పట్టించుకోకుండా ఓ పెద్ద నాయకుడు ఒంటెద్దు పోకడ పోవడంతో మండలంలోని పార్టీలో వర్గ పోరును ప్రోత్సహించడంతో చినికి.. చినికి.. చివరికి మండలంలోని బుధవారం జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముందే ఓవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని గత 30 ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న యువ సీనియర్ నాయకుడు మండల కేంద్రంలోని ఓ రేషన్ షాప్‌లో సన్న బియ్యం ప్రారంభ కార్యక్రమంలో వర్గానికి చెందిన సీనియర్ నాయకుడు పాల్గొని హడావుడి చేస్తున్న ఆ నాయకుడుపై మండిపడ్డారు. నీకు ఇక్కడేం పని ఇది పంచాయతీ కాదు ఇది మా పంచాయతీ మా పంచాయతీ కార్యక్రమంలోను మమ్మల్ని ముందుకు రానివ్వవా అంటూ ఆ సీనియర్ నాయకుడు వర్గంతో బహిరంగంగానే వాగి వాగానికి దిగాడు. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే అవాక్కైయ్యారు. కొంతసేపు తర్వాత తేరు కొన్న ఎమ్మెల్యే ఇరువర్గాలకు నచ్చజెప్పి ఘర్షణ వాతావరణం జరగకుండ సన్నబియ్యాన్ని ప్రారంభించి అక్కడినుండి బెండలుపాడులో మరో రేషన్ షాప్‌లో సన్న బియ్యం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలోని మండలంలో సన్నబియ్యంతో పాటు పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మండలంలో జరుగుతున్న వర్గ పోరును చూసిన జారే జాగ్రత్త పడకపోతే మండలం చేజారిపోయే ప్రమాదం ఉన్నట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు కొందరు ప్రభాతవార్తకు తెలిపారు.




# సన్న బియ్యం పంపిణీతో పేదల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**- జగన్నాధపురంలో రేవంత్ రెడ్డి, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం**

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:



తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీతో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.బుధవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని చౌకదుకాణంలో జరుగుతున్నా సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని కొత్వాల పరిశీలించారు. సన్న బియ్యం పొందిన మహిళా లబ్ధిదారులతో కొత్వాల మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ల ఫ్లెక్సీకి సన్న బియ్యం లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... సన్న బియ్యం పంపిణి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చే గొప్ప వరం అని కొత్వాల అన్నారు. ప్రజలందరూ సన్న బియ్యం పంపిణి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్ చౌగాని పాపారావు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు త్రవెంకటేశ్వర్లు, గంధం నర్సింహారావు, భూక్యా గిరి ప్రసాద్ నాయక్, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, పిండి రామిరెడ్డి, తాళ్లూరి షణ్ముఖా చారి, అజ్మీరా రమేష్ నాయక్, ఉండేటి శాంతివర్ధన్, మాలోత్ చంద్రు, ధర్మపురి ప్రసాద్, ధర్మసోత్ బిచ్చా, బోడా లచ్చు, బూరుగడ్డ ఖాదర్ బాబు, సోని, అరుణ, భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలి: కొత్వాల

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:

ఉద్యోగుల పదవి విరమణ పొందిన అనంతరం ప్రతి ఒక్కరూ సమాజ సేవకు పాటుపడాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.తెలంగాణా ట్రాన్స్కోలో సబ్ ఇంజనీర్ గా పనిచేసి పదవి విరమణ పొందిన చల్ల వెంకటేశ్వరరావును సన్మానించారు. స్థానిక కేటీపీఎస్‌లో లో 1 - గ్రేడ్ ఫోర్ మెన్ గా పనిచేసి పదవి విరమణ పొందిన ఇమడా బత్తుల వసంతరావుల బుధవారం జరిగిన రిటైర్మెంట్ ఫంక్షన్ లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అనీ, సమాజ సేవ చేస్తే మానవ జీవితానికి సార్థకత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, ఎన్‌పీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

## - మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి: సిపిఎం

బోనకల్, ప్రభాతవార్త :

హామీలు ఇచ్చేటప్పుడు ఆలోచించి ఇవ్వాలి ఇచ్చిన తర్వాత వాటిని అమలు చేయాల్సిందేనని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు రైతులు మొక్కజొన్నలు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకున్న తర్వాత కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారం కోసం ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. అక్కడ గంట పాటు రాస్తారోకో నిర్వహించి అక్కడ నుంచి ప్రదర్శనగా స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు అందజేశారు. ఈ సందర్భంగా మడిపల్లి గోపాల్ రావు, దొండపాటి నాగేశ్వరరావు, చింతల చెరువు కోటేశ్వరరావు, కిలారు సురేష్ మాట్లాడుతూ ధనిక రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పులు రాష్ట్రంగా మార్చాడని ఆనాడు విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని డబ్బులు లేవని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. అధికారం కోసం అమలకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేస్తామంటే ప్రజల నుంచి తగిన గుణపాఠం ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఆరు గ్యారెంటీ పథకాలలో కేవలం ఉచిత బస్సు మాత్రమే అమలు చేస్తున్నారని, మిగిలిన పథకాలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించి కేవలం సగం కూడా రుణమాఫీ చేయలేదన్నారు. రెండు లక్షల దాటిన వారికి పైన ఉన్న నగదు చెల్లిస్తే వారికి కూడా రుణమాఫీ చేస్తామని ప్రకటించారని, కానీ తీరా ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి రూ. 2 లక్షల పైబడిన వారి రుణాలు మాఫీ చేయడం లేదని ప్రకటించడం రైతులను మోసం చేయటమేనన్నారు. అధికారంలోకి వచ్చి 16 నెలల గడుస్తున్న ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని వారు ప్రశ్నించారు. ఎటువంటి



షరతులు లేకుండా రైతులందరికీ వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని వారి డిమాండ్ చేశారు. కాస్తా తో సంబంధం లేకుండా రైతులందరికీ రైతు భరోసా వేయాలని, భూ సమగ్ర సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. సన్న వడ్ల కి ఆగిన బోనస్ లను వేయాలని, అర్హులైన వారందరికీ రేషన్ అకార్డులు, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు, మహిళలందరికీ మహాలక్ష్మి పథకం కింద రూ. 2500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కార్డుతో సంబంధం లేకుండా భూమిలేని వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మండలంలో 15,500 ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశారని, ఇప్పటికే రైతులు 40 శాతం వరకు మొక్కజొన్న పంటను ప్రైవేటు వ్యాపారులకు కారు చౌకగా అమ్ముకున్నారన్నారు. నేటి వరకు ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని, దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు సాగునీటి సమస్యతో మరోకవైపు పంట చేతికి వచ్చిన తర్వాత ప్రభుత్వ విధానాలతో రైతుల నష్టపోతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించకపోవడం బాధాకరమన్నారు. రైతులందరూ మొక్కజొన్న పంట అమ్ముకున్న తర్వాత కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తుళ్లూరు రమేష్, కారంగుల చంద్రయ్య, జొన్నలగడ్డ సునీత, గుడిపూడి వెంకటేశ్వర్లు, దొండపాటి సత్యనారాయణ, కూచిపూడి మురళీకృష్ణ, గుగులోతు నరేష్, తెల్లాకుల శ్రీనివాసరావు, కోట నాగరాజు, సిపిఎం సీనియర్ నాయకులు గుగులోతు పంతు, ఏడునూతల లక్ష్మణరావు, పెద్దపోలు కోటేశ్వరరావు, కళ్యాణపు శ్రీనివాసరావు, నిమ్మ తోట ఖాన, నిమ్మల రామారావు, గుడ్డురి వెంకట నరసయ్య, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు డివైఎఫ్ఐ మండల మాజీ అధ్యక్షుడు బంక శ్రీను, మచ్చ గురవయ్య, యేసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అష్టోత్తర కలశాభిషేకం

ఎర్రుపాలెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:



తెలంగాణ తిరుపతి ప్రసిద్దిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం పదిగంటలకు స్వామివారికి ఆలయ అర్చకులు అష్టోత్తర కలశాభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివారి సన్నిధిలో గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారు ఈ కొండపై వెలిశారని



అనుటకు సాక్షిభూతమైన పరమ పవిత్ర పాదములకు పంచామృతాలు, పండ్ల రసాలతో అభిషేకించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. సాయంత్రం ఆరుగంటల నుంచి పద్మావతి అలివేలుమంగ సమేతుడైన శ్రీవారు గజవాహనంపై ఊరేగింపుగా భక్తులు, గ్రామస్తులు, కోలాట బృందం, గోవింద నామస్మరణల మధ్య గిరిప్రదక్షిణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకులు కె.విజయకుమారి, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, అర్చకులు మురళీమోహన్‌శర్మ, రాజీవ్‌శర్మ, ఆలయ వేదపండితులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

మధిరరూరల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

మధిర మండల పరిధిలోని తొర్లపాడు, ఖమ్మంపాడు గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాలను బుధవారం ప్రారంభించారు. తొర్లపాడు గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర ఏఎంసీ వైస్‌చైర్మన్ అయిలూరి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పేదలకు ఒక వరమని, ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సువర్ణ పాలనను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందిస్తున్నారన్నారు. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యం తినేవిధంగా గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించటం జరిగిందన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. అలాగే ఖమ్మంపాడు గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్



నాయకుడు ముప్వా వెంకయ్యబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు, నాయకులు చేబ్రోలు కృష్ణ, కాశీబోయిన లక్ష్మణ్‌రాజు, వాసిరెడ్డి రవికుమార్, వెంకటరావు, బొబ్బిల వీర వెంకయ్య, శేషుకుమార్, వేల్పుల సాంబయ్య, సత్యనారాయణ, మల్లికార్జున్, మల్లారెడ్డి, దర్శనాల వెంకటేశ్వర్లు, రామారావు, బసవమ్మ, సురేష్, సీతయ్య, బాబు, ప్రవీణ్, ఐలపోగు దాసు, కాటయ్య, నాగేశ్వరరావు, వెంకటేష్, మాధవరావు, కొండయ్య పాల్గొన్నారు.




# రోడ్డు విస్తరణ పనుల్లో రైతులను వేధిస్తే సహించం: సిపిఐ

బోనకల్, ప్రభాతవార్త :




మండలంలో రోడ్డు విస్తరణ పనుల్లో రైతులను వేధిస్తే సహించబోమని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధికారులను, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ కలకోట నుండి మోటమర్రి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రైతులను సంప్రదించకుండా రైతుల భూముల్లోకి పరిధి మించి మట్టి తోలుతున్నారని, ఏంటని ప్రశ్నించిన రైతులను అడ్డగోలుగా, అమర్యాదగా లారీ డ్రైవర్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రావినూతల నుంచి పొద్దుటూరు వరకు ఇదే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. ఈ విషయమై అధికారులు కాంట్రాక్టర్లు దృష్టి సారించి అసలు పరిష్కరించాలని కోరారు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటర్నేషనల్ స్కూల్ కు నిర్మించే రోడ్డు పనులు నాసిరకంగా చేస్తున్నారని, అధికారులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఏఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల వేలంపాటను వెంటనే ఆపాలి

ఎర్రుపాలెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ భూముల వేలంపాటను వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం రింగ్‌సెంటర్లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం సీపీఎం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నాకు వెళ్తున్న సీపీఎం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాలు, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అనేక మాయమాటలు చెప్పిందని ఇప్పుడు అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని ఆరోపించారు. విద్యార్థులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన విద్యార్థులను, సీపీఎం నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, నాయకులు దూదిగాం బసవయ్య, ఆంగోతు వెంకటేశ్వర్లు, సగ్గుర్తి సంజీవరావు, గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, షేక్.మస్తాన్, లగడపాటి అప్పారావు, కోటి సుబ్బారెడ్డి, నక్కా పుల్లారావు, రాజు, నాగేశ్వరావు, షేక్.నాగూల్ పాల్గొన్నారు.



# శ్రీసీతారాములు నడయాడిన పుణ్యశాల ఈ "పర్ణశాల"

**-శ్రీరామనవమికి ముస్తాబవుతున్న ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల**
**-రామాయణ పురాణ గాధ ఆనవాళ్లు ఎన్నో పర్ణశాల సొంతం**
**-భద్రాచలం దేవాలయానికి అనుబంధ దేవాలయం పర్ణశాల క్షేత్రం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఆనాడు తండ్రికి ఇచ్చిన మాట కోసం శ్రీరామచంద్రస్వామి లక్ష్మణ సీతాసమేతుడై వనవాసానికి బయలుదేరుతాడు. వనవాసంలోని చివరి మూడు సంవత్సరాలు వనవాసం చేయుటకు సరైన ప్రదేశాన్ని తెలపాలని శ్రీరాముడు అగస్త్యమునిని కోరతాడు. అప్పుడు అగస్త్యముని శ్రీరాముడితో చెపుతూ ఉత్తరం వైపు గౌతమీ నదీ తీరాన వెళ్తుంటే ఐదు మర్రిచెట్లు కలిసి ఉన్న ప్రదేశం వద్ద నివాసాన్ని ఏర్పాటు చేసుకుని వనవాసానికి అనువైన ప్రదేశంగా ఉంటుందని ముని సూచనల మేరకు శ్రీరామచంద్రుడు గౌతమీ నదీ ఉత్తరతీరం వైపు వెళ్తుండగా ... ఆ ఐదు మర్రిచెట్లు కలిసి ఉండే ప్రాంతాన్ని గుర్తిస్తారు. ఆ ప్రాంతం వద్ద కుటీరానికి ఏర్పాటు చేయాలని లక్ష్మణ స్వామిని ఆజ్ఞాపిస్తాడు. కాకులు దూరని కారడవి, చీమలు దూరని చిట్టడివిగా ఉన్న ఆ ప్రాంతంలో లక్ష్మణస్వామి వెదురుబొంగులను తీసుకుని వచ్చి కుటీరాన్ని ఏర్పాటు చేస్తాడు. ఆనాడు ఏర్పాటు చేసిన ప్రాంతాన్నే నేడు పంచవటి పర్ణశాలగా పేరుగాంచింది. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుబంధం దేవాలయంగా ఉన్న దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల ఆనాటి రామాయణ పురాణగాధల్లో చెప్పిన విధంగా అనేక ఆనవాళ్ళు భక్తులకు దర్శనమిస్తుంటాయి. భద్రాచలానికి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పర్ణశాల పుణ్యక్షేత్రంలో ప్రతి యేటా శ్రీరామనవమి రోజున భద్రాచలం క్షేత్రంలో జరిగే శ్రీసీతారాముల వారి కళ్యాణం మాదిరిగానే ఇక్కడ కూడా శ్రీరామనవమి రోజున శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. అందుకు దేవాలయ అధికారులు, మండల అధికారులు పర్ణశాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. ఏప్రిల్ 6వ తేదీన పునర్వసు నక్షత్రం, అభిజిత్‌లగ్న మందు పర్ణశాల పుణ్యక్షేత్రంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. 7వ తేదీన రథోత్సవాన్ని నిర్వహిస్తారు.



**-పర్ణశాలలో చూడదగిన ప్రదేశాలు**

పర్ణశాల దేవాలయం పక్కనే పంచవటి కుటీరం ఉంది. ఆ కుటీరం వద్ద సీతారామలక్ష్మణస్వామి వారి విగ్రహాలు రావణాసురుడు మారువేషంలో వచ్చిన ఘట్టాలు, లక్ష్మణస్వామి సీతమ్మవారిని లక్ష్మణరేఖ దాటి వెళ్ళవద్దని చెప్పే దృశ్యాలు, మారువేషంలో వచ్చిన రావణాసురుడి నిజస్వరూపం చూసి సీతమ్మవారు మూర్ఛపడిన దృశ్యాలు, రావణాసురుడు సీతమ్మవారు మూర్ఛపడిన ప్రదేశం భూమిని పెకలించి తీసుకుని వెళ్ళే దృశ్యాలు భక్తులకు దర్శనమిస్తుంటాయి. అలాగే పర్ణశాల దేవాలయ సమీపంలో సీతమ్మవారు స్నానమాచరించే సీతవాగు, సీతారామలక్ష్మణులు ఆరబెట్టుకునే రాతిపై ఆరపెట్టుకునే నారవస్త్రాల ఆనవాళ్ళు, రాముని సింహాసనం, సీతారామలక్ష్మణుల పాదాలు, సీతవాగులో పసుపు, కుంకుమల రాళ్ళు, సీతారామలక్ష్మణులు రాతిపై ఏర్పాటు చేసుకుని ఆడుకునే వామనగుంటలు, సూర్పణక్క చెట్టు ప్రదేశం, మరెన్నో దృశ్యాలు పురాణ ఆనవాళ్ళు భక్తులకు దర్శనమిస్తుంటాయి, 365 రోజులు పారే సీతవాగు ప్రత్యేకత. అలాగే పర్ణశాల గుడి సమీపంలో గౌతమీ నదీ తీరం భక్తులకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. రామాయణ పురాణంలో చెప్పిన విధంగా శ్రీసీతారాములు వారు చివరి రెండున్నర సంవత్సరాలు వనవాసం ఈ పర్ణశాలలో గడిపినట్లుగా పురాణాలు చెపుతున్నాయి.





**-పర్ణశాలను తిలకించేందుకు యాత్రికుల ఆసక్తి**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల క్షేత్రంకు వచ్చే భక్తులు పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని సందర్శించేందుకు ఆసక్తిని చూపిస్తారు. దేశ నలుమూలల నుంచి భద్రాచలం వచ్చే భక్తులు పర్ణశాలలోని పలు చరిత్ర ఆనవాళ్ళను చూసి ఎంతో మంత్రముగ్ధులు అవుతారు. ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణం పర్ణశాల సొంతం.

**-నవమికి ఏర్పాట్లు ముమ్మురం**

ఈ నెల 6వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా పర్ణశాల పుణ్యక్షేత్రంలో స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించేందుకు దేవాలయ అధికారులు, మండల అధికారులు గ్రామపంచాయతీ అధికారులు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. గతంలో కంటే ఎక్కువ మంది భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు కళ్యాణమండపం వద్ద చలువ పందిళ్ళను నిర్మిస్తున్నారు. దేవాలయం నుంచి కళ్యాణమండపం వరకు వెళ్ళే ప్రాంతం అంతా భక్తులు సేదతీరేందుకు, నీడను తలపించేందుకు చలువ పందిళ్ళు వేస్తున్నట్లు పర్ణశాల దేవాలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్ ప్రభాతవార్తకు తెలిపారు. ఈ నెల 5వ తేదీన సాయంత్రం ఎదుర్కోలు ఉత్సవం జరగనుందని, 6వ తేదీన స్వామి వారి కళ్యాణం, 7వ తేదీన రథోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు, కళ్యాణ మండపం వద్ద కళ్యాణం జరిగే సమయంలో ఉభయ దాతల టిక్కెట్ రూ.1500లుగా దేవాలయ అధికారులు నిర్ణయించారని, కళ్యాణం టిక్కెట్ కొనుగోలు చేసిన దంపతులకు శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదం, ముత్యాల తలంబ్రాలు, దేవాలయం నుంచి అందజేస్తున్నట్లు, అందుకు ఆసక్తి కలిగిన దంపతులు, ఉభయ దాతల టిక్కెట్ కొనుగోలు కోసం పర్ణశాల దేవాలయ అధికారులను కానీ, కౌంటర్ వద్ద కానీ సంప్రదించాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు. 5,6 తారీఖులలో స్వామివారి దర్శనం కోసం రూ.20ల టిక్కెట్ ధర నిర్ణయించామని, లడ్డూ ప్రసాదం రూ.25కు విక్రయిస్తున్నట్లు, స్వామి వారి ప్రత్యేక దర్శనం 5,6 తారీఖులలో రూ.20లుగా దేవాలయ అధికారులు నిర్ణయించారని ఆయన తెలిపారు. అలాగే స్వామి వారి కళ్యాణం జరిగే కళ్యాణమండపం వద్ద గతంలో ఎన్నడూ లేని విధంగా చలువ పందిళ్ళ కింద భక్తుల సౌకర్యార్థం 15 వాటర్ కూలర్లను ఏర్పాటు చేయనున్నట్లు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పర్ణశాలకు విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**-ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న తహసిల్దార్, ఎంపీడీవో**

ఈ నెల 6వ తేదీన పర్ణశాలలో జరిగే స్వామి వారి కళ్యాణంపై భక్తుల సౌకర్యం కోసం చేస్తున్న ఏర్పాట్లను దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీడీవో రామకృష్ణలు పర్యవేక్షిస్తున్నారు. స్నానఘట్టాల వద్ద తాత్కాలిక డ్రస్సింగ్ రూంలు, షవర్‌బాత్‌లతో పాటు భక్తులకు త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, శానిటేషన్‌పై దృష్టి సారించారు. అలాగే గోదావరి నది వద్ద ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్ళను సిద్ధ పరుస్తున్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది..

**-ప్రజాస్వామ్య హక్కులను కాలు రాస్తున్న బిజెపి**
**-ఐడిసి చైర్మన్ మువ్వ, ఎమ్మెల్యే కోరం**



**ఇల్లందు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాలరాస్తున్న దని, ఆ రాజ్యాంగాన్ని వదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని టీఎస్ ఐడీసీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. ఏఐసీసీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన సభలో వారు మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరుస్తూ ప్రసంగించాడన్నారు. ఈ దేశ స్వతంత్రం కోసం మహాత్మా గాంధీ, కాంగ్రెస్ పార్టీ చేసిన త్యాగాలను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేశారన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మూలంగానే దేశంలోని పేదరికం, వివక్ష తొలగిపోయాయన్నారు. 10 సంవత్సరాలకు పైగా దేశంలో పాలిస్తున్న బిజెపి ఉన్నత వర్గాల కోసం మాత్రమే పనిచేస్తున్నది ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ పాలన కొనసాగిస్తున్నది అన్నారు. దేశంలోని ప్రజలకు సమాన హక్కులు, సమన్యాయం కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను హరిస్తున్నదన్నారు. దేశంలోని ధరలు విపరీతంగా పెంచుతూ మరోవైపు ప్రజలపై అన్ని రకాల ఆంక్షలు కొనసాగిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. అహింస, శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్మా గాంధీని స్మరించుకుంటూనే రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకునేందుకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. అంతకుముందు కొత్త బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కొత్త బస్టాండ్ నుండి మూడో వార్డు వరకు ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం చేశారు.

**-కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపులో భాగంగా జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున ఇల్లందుకు తరలివచ్చారు. కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు అనసూర్య, దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, మండల రాము, సూర్యం, సైదులు, సదానందం, చిట్టిబాబు, జానీ, చిల్ల శ్రీనివాస్, ధనుంజయ్, జె వెంకటేశ్వర్లు, పడిదల నవీన్, వివిధ మండలాల నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

**-16వ, వార్డులో బియ్యం పంపిణీ చేసిన మువ్వ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పథకంలో భాగంగా 16వ, వార్డులో ఐడిసి చైర్మన్ ముమ్వా విజయ్ బాబు, ఎమ్మెల్యే కోరం కనకయ్య సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు.





# గ్రామీణప్రాంతాల్లో కలుషిత ఐస్‌క్రీమ్ విక్రయాలు

**కెమికల్స్‌తో పొంచి ఉన్న ప్రమాదం**
**బ్రాండెడ్ లేబుల్‌తో ఐస్‌క్రీమ్ తయారి**
**పట్టించుకోకుంటే ప్రమాదమే?**

**వైరారూరల్,ఏప్రిల్01,ప్రభాతవార్త:**

వైరా మండల పరిధిలో పలు గ్రామాల్లో రంగురంగుల కెమికల్స్ తో తయారు చేసిన ఈ ఐస్‌క్రీమ్‌ల పేరుతో పలు కంపెనీల పేరుతో అమ్ముతూ చిన్నపిల్లల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. ఐస్‌క్రీమ్‌ల తయారీలో నాణ్యత పరిణామాలను ప్రక్కనపెట్టి వ్యాపార ధ్యేయంగా లక్ష్యంగా తయారు చేసిన రంగురంగుల కలర్లతో ఐస్‌క్రీమ్‌లను విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. అభంశుభం తెలియని పిల్లలు రంగురంగుల కెమికల్ కలిసి ఉన్నాయని తెలియక వాటిని తిని రోగాలను కొని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు పెద్దలు అందరు ఒకేచోట చెట్ల కాడ కూర్చొని ఇంటి ముందల కూర్చొని ఉన్నప్పుడు రకరకాల ఆరన్లతో రకరకాల కలర్స్ పెట్టెలతో గ్రామాల్లో కొచ్చి రంగురంగుల కెమికల్స్ కలిపిన ఐస్ క్రీమ్‌లను విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఇలాంటి ఐస్‌క్రీమ్‌లు తింటే ఎన్నో రకాల ఆరోగ్యాలు పాడైతాయని ప్రముఖులు వైద్యులు కూడా చెబుతున్నారు. గ్రామాల్లో ఇలాంటి ప్రజల ఆరోగ్యంతో పిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడే అనుమతిలేని ఐస్‌క్రీమ్ విక్రయాలపై జర దృష్టి సాధిసేనత ఎంతో మేలు జరుగుతుంది. గ్రామాల్లోని ప్రజల్లో కూడా కెమికల్ కలిసిన ఐస్‌క్రీములు తింటే ఎలాంటి నష్టాలు కలుగుతాయో ప్రజలు కూడా వాటిని తెలుసుకొని నాణ్యతలేని ఐస్‌క్రీమ్‌లను తిని రోగాలను కొని తెచ్చుకోవద్దని పలువురు వైద్యులు కూడా తెలుపుతున్నారు.




**కల్తీ ఐస్‌క్రీమ్‌లను తినడం వల్ల వచ్చే నష్టాలు**

రసాయనాలు కలిపిన ఐస్‌క్రీమ్‌లను తినడం వలన గొంతు, అజీర్తి సమస్యలు వస్తాయని డాక్టర్లు చెబుతున్నారు. అందువలన ఐస్‌క్రీమ్‌లు తినేటప్పుడు రసాయనాలు కలుస్తున్నాయోమో అని జాగ్రత్త వహించాలి. పిల్లలకు వీటి నుంచి దూరంగా ఉంచితే ఎంతో మంచిది. ఇలాంటి ఐస్‌క్రీమ్‌లు తినడం వలన శరీరంలో విష పదార్థాలు అనేవి పెరిగి ప్రాణాపాయస్థితి సంభవిస్తుంది. ఐస్‌క్రీమ్‌లు తినేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఈనెల 14తో ముగియనున్న దరఖాస్తుల గడువు**

**సన్న బియ్యం పటిష్టంగా అమలు**

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం, ఏప్రిల్ 02, ప్రభాత వార్త : రాజీవ్ యువ వికాసం పథకాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం సరఫరాపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆన్ లైన్ లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని లేదా ఎంపీడీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ యూనిట్లు లభిస్తాయని అన్నారు. అభ్యర్థులకు వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 ఏళ్ళ వయస్సు ఉండాలని, వ్యవసాయ యూనిట్లకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఉందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులకు అవసరమైన సర్టిఫికెట్లు వెంటనే 3 రోజులలో జారీ చేసేలా తహసీల్దార్ లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మండల జనాభా, గ్రామ జనాభా అనుగుణంగా కేటాయించిన లక్ష్యాల ప్రకారం యూనిట్లను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రాక్టికల్ యూనిట్ లో స్పెషలిస్ట్ అధికారులను సైతం ఉంచుతామని అన్నారు. సెక్టార్ వారీగా అభ్యర్థులకు అవసరమైన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. డాక్యుమెంట్ కారణంగా ఎవరికి యూనిట్ ఆపడం జరగదని కలెక్టర్ తెలిపారు. బ్యాంక్ లింకేజీ రుణాలు కూడా తప్పనిసరిగా మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలు అనవసరంగా తిరస్కరించడానికి వీలు లేదని అన్నారు. అభ్యర్థులకు అవసరమైన శిక్షణ అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి రేషన్ షాపులో తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులకు ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడానికి చర్యలు చేపట్టామని అన్నారు.

రేషన్ డీలర్ల ఓనర్ షిప్ రీవెరిఫికేషన్ చేస్తామని, సరిగ్గా పని చేయని రేషన్ డీలర్లపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టడానికి వీలు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. లబ్దిదారులకు ఎవరైనా సన్న బియ్యం కాకుండా నాణ్యత లేని బియ్యం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎన్ విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు

ఖమ్మం, ఏప్రిల్ 02, ప్రభాతవార్త : శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఘన నివాళులు అర్పించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, గౌడ సంఘం నాయకులు మిత్ర గౌడ్, అంజయ్య, ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ ఆఫీస్ పనులను పరిశీలించిన డిఈ



ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని బల్లేపల్లి లో జోనల్ ఆఫీస్ భవన ఏర్పాటు పనులను డీఈ ధరణి సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా, పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలు, మరియు నిర్ణీత సమయానికి పూర్తి చేసే విధానంపై సమీక్ష నిర్వహించారు. అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు, కార్మికులతో మాట్లాడి, పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఆయన సూచించారు.

## రెండవ విడత జెఈఈ మెయిన్స్ పరీక్షలు ప్రారంభం



ఖమ్మం విద్యావిభాగం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త: జెఈఈ మెయిన్స్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. రెండవ విడతలో చేపట్టిన ఈ పరీక్షలు ఖమ్మం జిల్లాలోని చైతన్య ఇంజ నీరింగ్, విజయ, బొమ్మ ఇంజనీరింగ్ కళాశాల, ఎస్‌బిఐటి ఇంజనీ రింగ్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు ఫస్ట్ సెషన్ 498 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయాల్సి ఉండగా 454 మంది పరీక్షకు హాజరయ్యారు. 44 మంది పరీక్షకు హాజరుకాలేదు. రెండవ సెషన్‌లో 534 మంది పరీక్షకు హాజరు రావాల్సి ఉండగా 490 మంది పరీక్షకు హాజరయ్యారు. మరో 44 మంది పరీక్షకు హాజరుకాలేదు. జాతీయ స్థాయిలో జరిగే జెఈఈ మెయిన్స్ బిఆర్కే పరీక్షల నిర్వహణపై కట్టు దిట్ట మైన ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులు గంట ముందే పరీక్ష హాల్‌లోకి అనుమతించారు. పరీక్ష వ్రాసే అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. నిబంధనలకుఅనుగుణంగాఖమ్మంలోని 4పరీక్ష కేంద్రాల్లోఈ పరీక్షలను చేపట్టారు.

## సిపిఐ నాయకులపై కేసు కొట్టివేత

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త

దేశంలో పెరుగుతున్న పెట్రోలు ధరలను అదుపు చేయా లని కోరుతూ సిపిఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో చేసి న నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులపై నమోదైన కేసునుబుధవారం జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు కొట్టివేయడం జరిగింది. వివరాల్లోకెళ్తే 2020 ఫిబ్రవరి 21వ తేదీన కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ ధరలను తగ్గం చాలని కోరుతూ సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు నాయకత్వన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో అప్పటి జిల్లా కార్య దర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేం దర్ రెడ్డి, జానీ మియా, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి సింగు నరసింహారావు తాటి వెంకటేశ్వరరావుల తోపాటు మరి కొంతమంది కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు . ఈ నిరసన పై రెండవ పట్టణ కేంద్రంలో కేసు నమోదు కాగా ఐదు సంవత్సరాల విచారణ అనంతరం సరైన సాక్షాధా రాలు లేనందున సిపిఐ నాయకులపై పెట్టిన కేసును జూని యర్ సివిల్ జార్జ్ కొట్టు వేశారు. ముద్దాయిల తరఫున న్యాయవాదులు ఒరుగంటి శేషగిరిరావు, తోట రామాం జనేయులు,రేగల వాదించారు. తమపై అక్రమంగా పెట్టిన కేసులను కోర్టు కొట్టవేయ దంతో సిపిఐ నాయకులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## చెల్లని చెక్కు కేసులో జైలు శిక్ష

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త

ఖమ్మం పట్టణం రాపర్తి నగర్ కు చెందిన వెదగొట్టు హనుమంత 48 కి చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్షతో పాటు నిందితుడు పిర్యాదికి నష్టపరిహారం క్రింద నాలుగు లక్షల యాభైయి వేయిల రూపాయలు చెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాధికారి ఏపూరి బిందు ప్రియ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం పట్టణం బుర్హాన్ పురం కు చెందిన పిర్యాది బత్తినేని రెణుక వద్ద నిందితుడు తన కుటుంబ అవసరాల నిమిత్తం జులై 9 2018 నాడు నాలుగు లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని అదే రోజు ప్రాంసరి నోటు వ్రాయించి ఇచ్చినాడు పిర్యాది తన బుణం తిరిగి చెల్లించమని నిందితుడిని ఒత్తిడి చేయగా ఫిబ్రవరి 22 2019 నాడు నాలుగు లక్షల యాభై వేయిల రూపాయలకు చెక్కు జారి చేసినాడు. పిర్యాది తన బ్యాంక్ ఖాతాలో చెక్కు జమ చేయగా నిందితుని ఖాతాలో సరిపడ నగదు లేనందున తిరస్కరణ గురి అయినది పిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీస్ జారీ చేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాది కారి నేరం బుజువు కావడంతో పైవిధంగా శిక్ష విదిస్తు తీర్పు చేప్పారు.

## ఘనంగా ప్రారంభమైన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర




ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి ఖమ్మం నియోజకవర్గంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఖమ్మం నగరంలోని 18వ డివిజన్‌లో కార్పొరేటర్ లక్ష్మీ మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నియోజకవర్గ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కోఆర్డినేటర్, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. యాత్ర ప్రాముఖ్యతను వివరించారు. అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు క్షమించరానివి అన్నారు. ఖమ్మం నియోజక వర్గ ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వర రావు అధ్యక్షతన ఖమ్మం నగరంలో 18 వ డివిజన్ లో యాత్రను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని, వారి ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త కంకణబద్ధులై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా ముక్తార్ జోహారా, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, 1 టౌన్ ఇంచార్జి మహ్మద్ ఖాదర్, కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, పాకలపాటి విజయ నిర్మల శేషగిరి, మేడా వెంకటేశ్వరరావు, జిల్లా శిగితి మెంబర్ గజ్జెల్లి వెంకన్న, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, షేక్ ఖాదర్, బాణాల లక్ష్మణ్, పట్టాభి, షేక్ పాషా, సంపటం నరసింహారావు, కందుల శ్రీనివాస్, ప్రతిభారెడ్డి, చంద్రిక, జ్యోతి, లక్ష్మి, శ్రీ జిల్లా వీడీద సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, మదూరి సైదారావు, కుమార్, షేక్ పాషా, కందుల శ్రీను, తుపాకుల శ్రీను, కృష్ణారెడ్డి, కూరపాటి ఉదయ్. డివిజన్ ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పేదోడి కడుపు నింపేందుకే సన్నబియ్యం అందిస్తున్నాం

**- అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే పాయం**

**పినపాక ప్రభాతవార్త, ఏప్రిల్ 2:**

రాష్టంలోని ప్రతి పేదోడి కుటుంబానికి కడుపు నింపేందుకే సన్నబియ్యంన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని ఇలాంటి నిర్ణయం చరిత్రాత్మకమని పినపాక నియోజకవర్గంలు శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా అయన జగ్గారం గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరపురం గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించారని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్నబియ్యాన్ని సరఫరా చేయడంతో పేదల గుండెల్లో నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికి రేషన్ కార్డులలతోపాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి ఆలోచన చేయకపోవడం , మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసరంగా సోషల్ మీడియా రాద్ధాంతాలు చేస్తుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకంతో అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలితో బాధపడకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు.అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, కౌలు రైతులకు సైతం ఆర్థిక సహాయం, ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ బండ పై సబ్సిడీ, ఇప్పుడు తాజాగా నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పేరుతో లోన్లు, ఇందిరమ్మ ఇల్లులు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. గతంలోనే తన హయాంలో అనేక రహదారులు ఏర్పాటు చేశామని, కొత్తగా మరికొన్ని రహదారులు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. అనంతరం 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, ఎంపీడీవో సునీల్, తాసిల్దార్ అద్దంకి నరేష్,పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మణుగూరు




# ముగిసిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

**- ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**అశ్వాపురం ప్రభాతవార్త, ఏప్రిల్ 02:**

మండల పరిధిలోని తుమ్మలచెరువు, వెంకటాపురం పంచాయతీల యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో మొదటగా బ్యాటింగ్ చేసిన తుమ్మలచెరువు టీమ్ తొమ్మిది వికెట్ల నష్టానికి 12 ఓవర్లలో 60 పరుగులు చేయగా అనంతరం 60 పరుగుల లక్ష్య సాధన లో బ్యాటింగ్ చేసిన వెంకటాపురం టీమ్ 8 ఓవర్లు ముగియకుండానే లక్ష్యాన్ని చేదించి విజేతగా నిలిచారు. అనంతరం అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ తుమ్మలచెరువు, వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని గత వారం పది రోజులుగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎండల్ని సైతం లెక్క చేయకుండా మొత్తం ఈ టోర్నమెంట్ లో 16 టీమ్ లు టోర్నీలో పాల్గొనడం గెలుపొందిన టీమ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ టోర్నమెంట్లో గెలుపు ఓటమి లు సహజమని ఈ క్రీడలు స్నేహాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. నెల్లిపాక సొసైటీ చైర్మన్ తుక్కని మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఫైనల్ లో హోరాహోరీ గా జరిగిన మ్యాచ్ లో గెలుపొందిన టీమ్ ల కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఐపీఎల్ మ్యాచ్ ని తలపించేలా ఉన్నాయని మంచి ప్రదర్శన కనపరిచిన వెంకటాపురం జట్టుకు అభినందనలు తెలియజేస్తూ క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పినపాక కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టా విజయ్ గాంధీ, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బచ్చు వెంకటరమణ, మల్లెలమడుగు గ్రామశాఖ అధ్యక్షులు బారాసు సంపత్,మాజీ సర్పంచ్ లు చాప ముత్తయ్య, వంక సత్యనారాయణ,నాయకులు సామకూరి వెంకన్న,అశ్వాపురం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, కోలా శశికాంత్, ఉమ్మడి తుమ్మల చెరువు యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్య రక్షణకు యాత్ర

**- ప్రతిగ్రామంలో జైబాపు, జైభీం, జైసంవిధాన్ యాత్రను విజయవంతం చేయాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 02 ః**



ప్రజాస్వామ్య రక్షణకు జైబాపు, జైభీం, జైసంవిధాన్ యాత్ర నిర్వహిస్తున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జైబాపు, జైభీం, జైసంవిధాన్ యాత్రను ప్రారంభించి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను అవమానిస్తుందన్నారు. భారతరాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేద్కర్, మహాత్మాగాంధీతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో, పట్టణంలో జైబాపు, జైభీం, జైసంవిధాన్ యాత్ర విజయవంతంగా నిర్వహించాలన్నారు. అనంతరం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన జైబాపు, జైభీం, జైసంవిధాన్ యాత్రపై ముఖ్యకార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఈ నినాధాన్ని ప్రతిఇంటికి చేరే విధంగా కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కోఆర్డినేటర్ ఏలూరు కోటేశ్వరరావు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, కూచిపూడి బాబు, సామా శ్రీనివాసరెడ్డి, సతీష్, అబ్దుల్, గాండ్ల సురేష్, కుర్రం రవి, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మగూడెం ఇసుకర్యాంపు కొత్తకమిటీ ఏర్పాటుచేయాలి

**- యంత్రాలతో గోదావరిలో ఇసుకతవ్వితే అడ్డుకుంటాం**

**- అందరికీ న్యాయం చేయాలి**

**- పద్మగూడెం, కొత్తకొండాపురం గిరిజన మహిళలు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 02 ః**

మణుగూరు మండలం పద్మగూడెం ఇసుకర్యాంపులో పాతసొసైటీ కమిటీని మార్చి కొత్తకమిటీ ఏర్పాటుచేయాలని అప్పటివరకు గోదావరిలో ఇసుక తవ్వితే అడ్డుకుంటామని పద్మగూడెం, కొత్తకొండాపురం గిరిజన మహిళలు అన్నారు. బుధవారం మణుగూరు పట్టణంలోని స్నేహాగార్డెన్స్ ఫంక్షన్‌హాలు నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పద్మగూడెం, కొత్తకొండాపురం గిరిజన గ్రామాల మహిళలు మాట్లాడారు. ఏడు సంవత్సరాల క్రితం పద్మగూడెం గ్రామం పేరుతో పెద్దమ్మతల్లి ట్రైబల్ ఇసుకసొసైటీని ఏర్పాటుచేసుకొని ఇసుక తీయడం జరుగుతుందన్నారు. 2018లో అనుమతులతో ఏర్పాటిన సొసైటీ 2019 నుంచి పద్మగూడెం, కొమ్ముగూడెం, కొండాయిగూడెం గ్రామాల గిరిజన మహిళలు 142మంది సభ్యులతో 10మంది కమిటీతో ఇసుక సొసైటీని నిర్వహించడం జరుగుతుందన్నారు. కొన్ని కారణాలవలన కొందరు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఆరుగురే సొసైటీ కమిటీ సభ్యులుగా పెత్తనం చేస్తున్నారన్నారు. ఈ ఆరుగురి వలన ర్యాంపులో విభేధాలు తలెత్తుతున్నాయన్నారు. మూడు



సంవత్సరాలుగా పాతకమిటీ రద్దుచేసి కొత్తకమిటీని ఏర్పాటుచేయాలని జిల్లా అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. పాతకమిటీతో కాకుండా కొత్తకమిటీ ఏర్పాటుచేసి ఇసుక తవ్వాలన్నారు. అప్పటివరకు గోదావరిలోకి ఇసుక తవ్వేందుకు యంత్రాలను రానివ్వమని, ఇసుక తవ్వకాలను అడ్డుకుంటామన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, టీఎస్ ఎండీసీ, డీఎల్‌పీవో లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పద్దం సుశీల, పద్దం నర్సమ్మ, గూగులోతు సంధ్య, బి.మౌనిక, బి.సంధ్య, పి.సుశీల, కె.కనకదుర్గ, ఎం.సునీత, కె.రనిత, బి.విజయకుమారి, బి.సంపూర్ణ, పద్దం నాగేశ్వరరావు, భూక్యా కిషన్‌లు పాల్గొన్నారు.

# అపరేటర్ల పదోన్నతికి ఇంటర్వ్యూలు

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 02 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 బేస్‌వర్క్‌షాప్ నందు బుధవారం ఈపీ ఆపరేటర్ల పదోన్నతులకు కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఏగ్రేడ్ ఈపీ ఆపరేటర్లకు కంపెనీస్థాయి అంతర్గత స్పెషల్‌గ్రేడులో మూడు ఖాళీల భర్తీకి, బీగ్రేడు ఆపరేటర్లకు ఏగ్రేడు పదోన్నతులకు 176 ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఎస్ఈ సుదర్శన్‌రెడ్డి, డీవైపీఎం(కార్పోరేట్) కృష్ణ, సీహెచ్.వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, డిప్యూటీ సూపరింటెండెంట్ గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మితే పోరాటాలు తప్పవు : నోముల భానుచందర్

**టేకులపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

హైదరాబాదులోని విద్యార్థులకు ప్రయోగశాలైన సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై విద్యార్థుల పోరాటం తప్పదని ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాదు నడిబోడ్డులో ఉన్న సెంటర్ యూనివర్సిటీలో 5000 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు.వీళ్ళు రాబోయే తరానికి కాబోయే భావి భారత పౌరులుగా ఎదగడం కోసం ఒక ప్రయోగశాలుగా నడుస్తున్న విద్యాలయం మరి అలాంటి విద్యాలయానికి ఆనాడు 2500 ఎకరాలు కేటాయిస్తే ఒక్కొక్క ప్రభుత్వం కొంత అమ్ముకుంటూ వస్తూ చివరికి 1800 ఎకరాలు మిగిలింది.ఈ 1800 ఎకరాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు గెలిచామని గొప్పలు చెప్పుకుంటూ ఇది విద్యార్థుల విజయం అంటూ విర్రవీగిన రేవంత్ రెడ్డి తెల్లారే భూములను కార్పోరేట్ శక్తులకు అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటని వారు అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చెట్లను నరికితే కేసులు పెడుతున్న ప్రభుత్వాలు పదివేలకు పైగా చెట్లు నరుకుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఎందుకు కేసు నమోదు చేయదో కోర్టులు చెప్పాలని వారు ప్రశ్నించారు. విద్యార్థుల ప్రయోగశాలైనటువంటి సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు మేధోసంపత్తి కలిగినటువంటి యూనివర్సిటీగా పేరు ఉన్నది అలాంటి యూనివర్సిటీని విద్యార్థుల మేధస్సును పెంచి వేయడం కోసం వారికున్నటువంటి ప్రకృతి



వనం లాంటి చెట్లను భూములని కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పడం తీవ్రం అభ్యంతరమని వారన్నారు భూముల అమ్మకాలను వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టి విద్యార్థినిలను జైల్లో పెట్టడం లాఠీచార్జి చేయడం దుర్మార్గమని వారు అన్నారు ఉద్యమాలకు నిలయమైన యూనివర్సిటీలు ఆ భూముల కోసం పోరాటం వారి చైతన్యానికి స్పష్టంగా అర్థం పడుతుందని వారు అన్నారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడుతామని ప్రమాణాలు చేసిన పాలకులు ప్రభుత్వాలు న్యాయమూర్తులు విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యాలయాల భూములను అమ్ముతుంటే ఎందుకు నోరు మెదపడం లేదని వారు అన్నారు. తక్షణమే సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాని నిలిపివేయాలని లేకపోతే ఉద్యమాలు ఆగవని ఆయన అన్నారు అక్రమంగా విద్యార్థులపై కేసులు నమోదు చేసిన ప్రభుత్వాలు కేసుల్ని వెనక్కి తీసుకోవాలని తిరిగి ఆ భూమిని విద్యాలయాలకు అప్పచెప్పాలని ఆ భూములను విద్యాలయాల పేరుమీద రిజిస్ట్రేషన్ చేయాలని వారు కోరారు. రేపు జరిగే సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు.

# విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం అమానుషం

**టేకులపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**

విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం అమానుషం, హైదరాబాద్ యూంట్రల్యూనివర్సిటీ(హెచ్సీయూ) భూములు అన్యక్రాంతమవ్వకుండా కాపాడుకుందాం, బడా కార్పొరేట్ శక్తులకు హెచ్ సి యు భూముల వేలం వెయ్యడాన్ని విరమించుకోవాలి, విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తివేయాలి, ఏపీఎంకె అంబేద్కర్ పూలే మార్క్స్ కాన్సిరాం ఆశయాల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మెంతెన ప్రభాకర్,తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి యెట్టి ప్రశాంత్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో" మా భూములు మాకే సొంతమని నినదిస్తు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్యక్రంతంవుతుంటే వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యమాలు చేస్తుంటే పోలీసులతో వారిపై లాఠీలతో దాడి చేస్తూ, అక్రమ అరెస్ట్ లు చేసి, భయపెట్టిస్తూ ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇప్పటికైనా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు పరిరక్షించాలని చేయాలని డిమాండ్ చేస్తున్నాం,లేని పక్షంలో తెలంగాణ ఉద్యమ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసమై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన ఉద్యమాలకు పిలిపిస్తామని



ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరిస్తున్నాం. ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని అరెస్టు చేసిన విద్యార్థినీ, విద్యార్థులను విడుదల చేయాలని, వారిపై అక్రమంగా కేసులు బనాయించిన కేసులను వెనక్కి తీసుకోవాలి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్సీయూ)భూముల పరిరక్షణ కోసమై గ్రామస్థాయి నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వరకు ఉద్యమాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా సహాయ కార్యదర్శి మెంతెన కొండలరావు తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు బాణోత్ లాక్పతి అంబేద్కర్ పూలే యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేకల సతీష్, పుంజా రాఘవులు, కీసరి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభం

## - ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**



బుధవారం టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచ్ ఉమా సురేందర్, తాసిల్దార్ నాగ భవాని, జీసీసీ మేనేజర్ నర్సింహారావు, ఎంపీడీఓ రవీంద్ర రావు, ఎంపీవో గణేష్ గాంధీ, రేషన్ డీలర్ల సంగం జిల్లా అద్యక్షుడు ఊకె శేఖర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్, మంగీలాల్ తదితర నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తప్పుడు జీవోలతో వేధిస్తున్న మతతత్వ పార్టీ నేతలు

**ఇల్లందుటౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**



ఎస్సీ, ఎస్టీలపై వాట్సప్ గ్రూపులలో మెసేజ్ లు పెడుతూ తప్పుడు జీవోలతో కొంతమంది మతతత్వ పార్టీల నేతలు వేధిస్తున్నారని టియంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్ మాదిగ ఆరోపించారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ క్రైస్తవ మత పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతిపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు న్యాయ విచారణ జరిపించాలని కోరారు. భారతదేశంలో యదేచ్చగా మానవ హక్కులు ఉల్లంఘనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ ప్రజలపై జరుగుతున్న మారణ హోమంపై సుప్రీంకోర్టు, ఆయా రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందించి విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. స్వతంత్ర ఉద్యమంలో రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లేరని అవమానపరుస్తున్న మతతత్వ రాజకీయ పార్టీలకు పరాభవం తప్పదని హెచ్చరించారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత కేటీ కింగ్స్

**టేకులపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**



మండలంలోని బోడు గ్రామంలో ఎంపీ ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా కొత్తతండ వర్సెస్ మొక్కంపాడు టీం లు ఫైనల్ లో తలపడగ... కొత్త తండ టీం విజయం సాధించింది.... ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు, గ్రామలలో క్రీడల పోటీలు నిర్వహించడం వల్ల యువతలో ఐక్యతతో పాటు నైపుణ్యతను కలిగిస్తాయని వారు... అన్నారు... దాదాపు 40 టీంలు రాగ ప్రధమ, ద్వితియ, తృతీయ.... బహు మతులు... ఇవ్వడం జరిగింది... ప్రధమ బహుమతి 1516/ కేటీ కింగ్స్,ద్వితీయ బహుమతి 1016/ మొక్కంపాడు తృతీయ బహుమతి 5016/నైన్ మైల్ గెలుపుపొందిన టీమ్స్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు... ఈ కార్యక్రమంలో టీచర్ బానోత్ రవి, మొక్కంపాడు ఎక్స్ మాజీ ఉపసర్పంచ్ మాలోత్ రాందాస్, బోడు గ్రామపెద్దలు పోతుగంటి వీరభద్రం, యువజన నాయకులు చంద్రశేఖర్. అన్వేష్,సురేష్, రాజబాబు,నిర్వహకులు ఆర్కె దొర, బీజ్జా రవీందర్, సుభాస్, నరేష్, ప్రకాష్, రెబల్, ఎంకేపి యూత్ పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతికి నివాళులర్పించిన గౌడ సంఘం

**టేకులపల్లి, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**



టేకులపల్లి మండలం బొమ్మనపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిజాం కోటలు బద్దలు కొట్టి ప్రజా రంజక పాలన సాగించిన బహుజన వీరుడు మొగల్ సామ్రాజ్యం పాలకుల దౌర్జన్యాలను నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన బహుజన వీరుడు,జమీందారులు, జాకీర్దారుల అరాచకాలను తిప్పి కొట్టిన గొప్ప మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 351 వ వర్ధంతిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. బొమ్మనపల్లి గ్రామంలో గల గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం వద్ద గల శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర ధర్మయ్య గౌడ్,జానయ్య, రాజేందర్, నరసయ్య, మోహన్ రావు,రాజు,శ్రీకాంత్ రమేష్, శంకర్,రాజేష్, లింగయ్య, సత్యసాయి, గోపికృష్ణ, మల్లేశం, శంకర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం

దమ్మపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

మండల పరిధిలోని దురదపాడు గ్రామంలో తెలంగాణ ఛత్రపతి శివాజీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని గౌడ బంధువులతో కలిసి బుధవారం నిర్వహించారు. కాసాని మంగేశ్వరావు, నాగప్రసాద్ బ్రదర్స్ నివాసం ఎదురుగా గల తాటివనంలో జరిగిన ఈకార్యక్రమంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలువేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాగప్రసాద్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక అని, తెలంగాణ బహుజన వీరుడని, రాజకీయ సామాజిక సమానత్వం కోసం పాపన్నచేసిన కృషి ఎనలేని దని అన్నారు. ఆయనను స్మరించుకొని ఆదర్శంగా తీసుకుంటూ సమాజంలోని సామాజిక వర్గాలతో కలిసి మెలిసి సంతోషంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కాసాని మంగేశ్వరావు, వంగల రాంబాబు, జైగౌడ సేన రాష్ట్ర కమిటీ సభ్యులు పానుగంటి లక్ష్మణ్‌గౌడ్, నాయుడు రాధాకృష్ణ, మారగాని నాగేశ్వరావు, నాయుడు సతీష్, మిడత శ్రీను, అశ్వారావుపేట గౌడ సంఘం సభ్యులు కొనకళ్ళ శ్రీను, పర్సా రామేశ్వరావు, మిద్దె లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



దమ్మపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

ఏప్రిల్ 5న నారాయణపేట్‌లో తలపెట్టిన తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయుసిఐ అనుబంధం) రాష్ట్ర మహాసభ పోస్టర్‌లను, కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. మండల కేంద్రం దమ్మపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎఐయుకెఎస్ కార్యదర్శి పండూరి వీరబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు అండగా నిలిచి వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. పంచాయితీ కార్మికుల పక్షాన న్యాయమైన డిమాండ్‌ల సాధనకోసం ఉద్యమించిందని ఈ నేపథ్యంలో ఏప్రిల్ 5న రాష్ట్ర 2వ మహాసభ జరుగుతుందని ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సభలో భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొలూరి పద్మ, గంగాధర రాఘవులు, జుంజునూని నాగరాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సియు భూముల వేలం వేయాలనే ఆలోచన వెనక్కి తీసుకోవాలి

దమ్మపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400ల ఎకరాల భూములను వేలంవేయాలనే ఆలోచనను వెనక్కి తీసుకోవాలని, అరెస్ట్ చేసిన విద్యార్థులను విడుదల చేయాలని సిపిఎం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రధాన సెంటర్‌లో ఆ భూముల వేలాన్ని నిరశిస్తూ నిరసన ప్రదర్శన చేశారు. ఈ క్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అర్జున్ మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలంవేయాలనే ఆలోచనను వెనక్కితీసుకోవాలని, ఉద్యమం చేస్తున్న విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, అట్టి భూములను యూనివర్శిటీకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ, యండ్రాతి ఆఅప్పరావు, మోరంపూడి శ్రీనివాసరావు, రావుల శోభన్‌బాబు, ఆబోతు చెన్నకేశవులు, లక్ష్మణరావు, గోపిరాజు, భీముడు, సత్యం, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## టన్ను పామాయిల్ గెలల ధర రూ.21వేలు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

ఏప్రిల్ నెలకు గాను టన్ను పామాయిల్ ధర రూ.21వేలు ప్రకటుస్తూ ఆయిల్‌ఫెడ్ అధికారులు ప్రకటించారు. రైతులు ఏప్రిల్ నెలలో తోటే పామాయిల్ గెలలకు టన్నుకు రూ.21వేల ధర వర్తిస్తుందని ఫీల్డ్ ఆఫీసర్ ఆది విశ్వవర్ధన్, కె శ్రీనివాసరెడ్డిలు తెలిపారు.

## దమ్మపేటలో సిపిఎం విస్తృత స్థాయి సమావేశం

దమ్మపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



మండల కేంద్రం దమ్మపేటలో సిపిఎం మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం యండ్రాతి అప్పారావు అధ్యక్షతన జరిగింది. పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య మాట్లాడుతూ పార్టీ సభ్యులందరూ గ్రామాలలో దళాలుగా ఏర్పడి స్థానిక ప్రజల ఇంటింటికి వెళ్ళి సర్వే నిర్వహించి సమస్యలను గుర్తించాలని అన్నారు. అనంతరం అట్టి సమస్యల పరిష్కారంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయా వద్ద ధర్నాలు చేసి సమస్యలపై కార్యాలయంలో వినిపత్రాలను అందజేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని, రాష్ట్రంలోని పాలక ప్రభుత్వాలు ఎన్నికలప్పుడు అనేక వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఈ క్రమంలో ప్రజలలో తిరిగి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారం కోసం పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జునరావు, దొడ్డ లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, రావుల శోభన్‌బాబు, చెన్నకేశవులు, ప్రశాంత్, రామ్‌ప్రసాద్, భీముడు, రమేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రామనామ స్మరణతో మారుమ్రోగిని రహదారులు

**- భద్రాచలానికి కాలినడకన వేలాది భక్తుల పాదయాత్ర**

**- రామదండు సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం**

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



అశ్వారావుపేటలోని ప్రధాన రహదారి బుధవారం రామనామ స్మరణతో మారుమ్రోగింది. శ్రీరామ నవమి పురస్కరించుకొని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు గాను ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు చెందిన శ్రీరామ ఆధ్యాత్మిక సేవా సమితి ఆధ్వర్యంలో 90 గ్రామాలకు చెందిన దాదాపు 4500ల మంది భక్తులు పాదయాత్రగా వెళ్తున్నారు. బుధవారం భక్తుల పాదయాత్ర అశ్వారావుపేటకు చేరుకుంది. కాగా వారికి పట్టణ సమీప ఊట్లపల్లి రోడ్‌లోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద వైద్యశాల ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మందులు పంపిణీ చేశారు. అదే విధంగా రామదండు సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతేకాకుండా భద్రాచలంకు పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు అశ్వారావుపేటలో పలుచోట్ల మజ్జిగ ప్యాకెట్‌లు, కూలింగ్ వాటర్‌ను పలుచోట్ల పంపిణీ చేశారు.






## మాజీ ఎంపీపీని పరామర్శించిన మాజీ వైస్ ఎంపీపీ

దమ్మపేట, ఏజెన్సీ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :



గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురై చికిత్స తీసుకొని రెడ్యాలపాడు లోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు మాజీ ఎంపీపీ సోయం ప్రసాదను రెడ్యాలపాడు లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## చిలకలగండి హుండీ ఆదాయం లెక్కింపు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



మండల పరిధిలోని వినాయకపురం గ్రామ సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి బెయిల్‌సింగ్ ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా రూ.1,05,274లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి సూర్య ప్రకాష్, దేవాలయ చైర్మన్ నరాల శ్రీనివాసరావు, ధర్మకర్త మండలి సభ్యులు ఆలపాటి నరేంద్ర, నారం జగదీష్, ఇళ్ళ నాగేంద్ర, ఇళ్ళ నిర్మల, నల్లగల్ల పెద్ద వెంకటేష్ గ్రామ పెద్దలు అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన టెన్త్ పరీక్షలు

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:



10వ తరగతి వార్షిక పరీక్షలు అశ్వారావుపేట మండలంలో ప్రశాంతంగా ముగిసాయి. మార్చి21వ తేదీ నుండి నేటి వరకూ జరిగిన పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిసాయి దీంతో వసతి గృహాల విద్యార్థులు ఇంటిబాట పట్టారు. అశ్వారావుపేట మండలంలోని నున్నంబట్టి ఆశ్రమ గురుకుల పాఠశాల, అశ్వారావుపేట జిల్లా పరిషత్ పాఠశాల, అశ్వారావుపేట జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా విద్యాశాఖ, పోలీస్ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టారు. చివరి రోజు సోషల్ పరీక్షను విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా హాజరై వ్రాశారు. పబ్లిక్ పరీక్షల నుండి విద్యార్థులకు ఉపశమనం కలగడంతో విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో కేరింతలు కొడుతూ పరీక్షా హాల్ నుండి బయటకు వచ్చారు. వసతి గృహాల్లో, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఇంటిబాట పట్టారు. కొంత మంది విద్యార్థులు బరువెక్కిన హృదయాలతో స్నేహితులను, టీచర్‌లను కలుసుకొని వీడ్కోలు పలికారు.

# పాపన్న ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## - గౌడ్ కుల అధ్యక్షులు పొలగాని శ్రీనివాస్

**కారేపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం వస్తుందని లక్ష్యంతో పోరాడిన పాపన్న ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడు కుల అధ్యక్షులు పొలగాని శ్రీనివాసరావు అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి లోసర్దార్ సర్వాయి 315 వ వర్ధంతిని పురస్కరించుకొని కారేపల్లి గౌడ జన హక్కులపోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ యందు గల పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పోల గాని మాట్లాడుతూతెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్స ర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారన్నారు,సబ్బండవర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్నచేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రాచరికపు వ్యవస్థనీడలో జమీందారులు జాగీర్దార్ల అరాచకాలను సహించలేకకడుపు మండి కత్తి పట్టిన వీరుడతను, దళిత బహుజనులుఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చునినిరూపించిన సామాన్యుడు పాపన్న. అని కొనియాడారు సామాన్య గీత కార్మికకుటుంబంలో జన్మించి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగామొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి గోల్కొండ కోట పైనబహుజన జెండా ఎగురవేసి, బహుజన రాజ్యాన్ని స్థాపించినయోధుడు అని అన్నారుపాపన్న



జీవితాన్ని నేటితరంఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండలం జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బఅధ్యక్షులు పాలగాని శ్రీనివాసరావు మరియు కార్యదర్శి తోడేటి రమేష్ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ల శ్రీను గడ్డమీది రామారావు కారేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఆర్ ఆరేళ్ల రవి గౌరవ పెద్దమనిషి తాళ్లూరు చంద్రయ్య గౌరవ సలహాదారులు సీమాల్దారు సత్యనారాయణ పాసిని నాగేశ్వరరావు డెంకెన రవి తాళ్లూరి కోటయ్యపానుగంటి ఉపేందర మామిళ్ళశ్రీను కసగాని రామారావు గాదే సుబ్బయ్య కసగాని కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

## - సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక

## - పథకం లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## - ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**కామేపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రజా పాలన ప్రభు త్వ ప్రధాన లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అ న్నారు.కామేపల్లి మండల పరిధిలోని జాస్తిపల్లి, ముచ్చర్ల గ్రామాల్లో రేషన్ షాపుల ద్వా రా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. సన్న బియ్యం పథకం చారిత్రాత్మకమైనదని అన్నారు. లబ్ధిదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి లబ్ధిదారునికి నాణ్యమైన సన్నబియాన్ని ప్రతి నెల అందించి ఆదుకోవడం జరుగుతుందన్నారు. అభివృద్ధి ప్రభుత్వాన్ని ఎల్లప్పుడూ ప్రజల ఆశీర్వదించాలని కోరారు. రాజీవ్ యువ వికాస్ పథ కాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి, ఏవో బి.తారా దేవి, ఎస్సై



బి.సాయికు మార్, ఐబి ఏఈ విజయ్ కుమార్, ఆర్ఐ బి.విజయ, సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాలోత్ బావ్ సింగ్, గుగులోత్ గబ్రు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసి డెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, తోటకూరి శివయ్య, దేవేండ్ల రామకృష్ణ, వరికొల్లు సైదులు, గాదె రాంబాబు, వెంకన్న, రేషన్ డీలర్లు కుమార్, నాగ ప్రసాద్, బత్తుల రాంబాబు, రాయల వీరన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఘన సన్మానం

## - తాసిల్దార్, ఎంపీడీవోకు సత్కారం

**కామేపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తా సిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జీ.రవీందర్ లను శాలువా కప్పి బుధవారం ఘనంగా సన్మానించారు. గ్రామంలో సన్న బియ్యం పం పిణీ కార్యక్రమానికి విచ్చేసిన వారిని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా కార్యదర్శి బత్తుల రాంబా బు,సీనియర్ మేట్,మండల అధ్యక్షులు రాయల వీర న్న సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం రాష్ట్ర కార్యవర్గ స భ్యుడు రాయల నరేష్, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా ఆర్గనైజేషన్ అధ్యక్షు డు గుండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# కోట మైసమ్మ ఆలయంలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

## - భారీగా తరలివచ్చిన భక్తులు

**కారేపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీ కోటమైసమ్మ ఆలయంలో మూడు రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్స వాలు మహాపూర్ణాహుతితో శుక్రవారం ముగిసాయి. వేదమంత్రోచ్చారణలతో ట్రస్టు చైర్మన్ పర్సా పట్టాబిరామారావువిజయలక్ష్మి పరస సనత్ కుమార్ శ్రీదేవి పగడాల మోహనకృష్ణ మంజుల దంపతుల ప్రత్యేక హోమాలు నిర్వహించారు దేవాదాయ శాఖ ఇవో వేణుగోపాలాచార్యులు, చేతుల మీదుగా ఆలయ పూజారి కొత్తలంక కైలాస్ శర్మ పర్యవేక్షణలో కొడమంచిలి ఫణి కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాపూర్ణాహుతి మనంగా నిర్వహించారు. అంతకుముందు ప్రత్యేక పూజల్లో ఆలయ ప్రాంగణంలోగల దేవతామూర్తులన్నింటికి పవిత్రారోహణం, కలశ ఉద్వాసనము, నిర్వహించిన అనంతరం మహదాశ్వీరచనం, పండిత సత్కారంతో ఈ ఉత్స వాలు ముగిసాయి. చివరిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమాల్లో పూజారి కైలాసశర్మ పర్సా సాయికుమార్ పగడాల మోహనకృష్ణ, తదితరులు పాల్గొన్నా






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు: తాళ్లపల్లి కృష్ణ

**కొణిజర్ల ఏప్రిల్ 02 ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాలకుల దుర్మార్గపు ఆనాలోచనావిధానాలను వ్యతిరేకిస్తున్న సిపిఎం అనుబంధ పార్టీలు ప్రజా సంఘాలను అక్రమంగా అరెస్టులు చేసి నిర్భంధాలకు గురి చేసినంత మాత్రాన ప్రజా ఉద్యమాలను ఆపలేరని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ ఘటించారు. బుధవారం కొణిజర్ల మండల కేంద్రంలో సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో హెచ్సి యు భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం)జిల్లాకమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాలు భూములను రాష్ట్రప్రభుత్వం అమ్మివేయడాన్ని ఆ యూనివర్సిటీ లో చదువు కొనే విధ్యార్థులు అడ్డుపడితె పోలీసులు పెద్ద ఎత్తున విధ్యార్థులను హింసించి అరెస్టులు చేసినందుకు యూనివర్సిటీ ముట్టడికి పిలువు ఇస్తే రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ( ఎం) శ్రేణులను అరెస్టులు చేయడం అత్యంత దుర్మార్గమని ప్రభుత్వం అన్నా ఆలోచన విధానాలతో హెచ్ సి యు భూములు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి పెద్ద మొత్తంలో ప్రజాధనం కాజేయాలని పూనుకొందని, ఇలాంటి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమాలతో అడ్డుకొంటామని అనిపిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు మండల కమిటీ సభ్యులు బోయినపల్లి శ్రీనివాస్ రావు, జోనెబోయిన అంజయ్య, తేజావత్ సీతారాములు, షేక్ ఆఫ్జల్, బుర్రి గోపయ్య, పెదమల పద్మిని తిలకం, కొచ్చెర్ల కుమారి, లింగాల డెవిడ్ విజయరాజు, చల్లా వెంకట్ నారాయణ, జట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం

**కారేపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**

సింగరేణి మండల పరిధిలోగల మాదారం గ్రామంలోని బంజారా కాలనీలో రామాలయ అభివృద్ధికి మాజీ ఎంపిటిసి భాగం రూప నాగేశ్వరరావులు ఆర్థిక సహాయం చేశారు. గ్రామ పెద్దలు గుర్రం నరసయ్య, గుర్రం కిట్టులు గ్రామంలోని గుడి వద్ద బుధవారం ఆలయ కమిటీ సభ్యులను కలిసి రూ. 25 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతయ్య, రాంబాబు, ప్రదీప్, వెంకన్న, అజ్మీర రవి, మోతీలాల్, బానోత్ శ్యామల, అజ్మీర సురేష్, బానోత్ రవి, అజ్మీర పీక్లా, భానోత్ హిమ్యా తదితరులు పాల్గొన్నారు.



# లింగాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కల్లూరు, ఏప్రిల్ 02, (ప్రభాతవార్త :



కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామపంచాయతీలో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు ఆధ్వర్యంలో డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మార్వో పులి సాంబశివుడు, వ్యవసాయ అధికారి రూప, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా చౌదరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్, దేవరపల్లి నాగమణి, ఏఈఓ పవన్, గ్రామ సెక్రెటరీ ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, దేవరపల్లి శ్రీనివాసరావు, మద్దినేని పిచ్చియ్య , దేవరపల్లి మంగపతి, కల్లూరు మండల నాయకులు, పెద్ద పోయిన శ్రీనివాసరావు, రాజబోయిన శ్రీనివాసరావు, బానోత్ వంశీ, బైర్ల కాంతారావు, తోట సుబ్బారావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

పెనుబల్లి, ఏప్రిల్ 02, (ప్రభాతవార్త :

ప్రభుత్వ భూములను రాష్ట్ర ప్రభుత్వం విక్రయించడానికి వ్యతిరేకిస్తున్న సిపిఎం నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టిబొమ్మను వి ఎం బంజర్ రింగ్ సెంటర్లో దగ్ధం చేశారు. ప్రభుత్వ భూములు కాపాడాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను విక్రయించేందుకు ఏర్పాటు చేసుకున్న వేలం పాటలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు, అరెస్టు చేసిన సిపిఎం నాయకులను విడుదల చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, కండె సత్యం, చిలకా రామచంద్రుడు పాల్గొన్నారు.

# యువతికి వీల్ చైర్ వితరణ

పెనుబల్లి, ఏప్రిల్ 02, (ప్రభాతవార్త



అనారోగ్యంతో రెండు కాళ్లు చచ్చుపడిపోయిన యువతికి వీల్ చైర్ ను వితరణగా అందజేశారు. పెనుబల్లి మండలం వియం బంజర్ గ్రామంలోని ఎంప్లాయిస్ కాలనీ లో నివాసం వుంటున్న దొంతు రమాదేవి అనే యువతి కి గత ఏడాది అనారోగ్యంతో తన రెండుకాళ్లు చచ్చుపడిపోయి కదలలేని స్థితిలో మంచానికే పరిమితమై ఇబ్బందిపడుతుంది. యువతి తల్లి కి అనారోగ్యం, తండ్రి కూలీ పని చేస్తూ భార్య, కూతురిని పోషిస్తుండగా వారి ఇబ్బందిని చూసి వియం బంజర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ కి తెలియజేయడంతో మండాలపాడు కు చెందిన ట్రస్ట్ నిర్వహకురాలు జోనెబోయిన అన్నపూర్ణ 8 వేల రూపాయలు విలువైనవీల్ చైర్ ను బుధవారం యువతి తండ్రి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి కిరణ్ కుమార్, వంగా నిరంజన్ , భూక్య ప్రసాద్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## - ప్రారంభించిన సొసైటీ అధ్యక్షులు, వెంకటరెడ్డి కృష్ణమూర్తి

సత్తుపల్లి ఏప్రిల్ 2 (ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సత్తుపల్లి మండలంలో గంగారం తుంబూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ( పిఎసిఎస్ ) లా ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ సొసైటీల పరిధిలో గంగారం, తుంబురు, కిష్టాపురం, సదాశివుని పాలెం,గ్రామాల్లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్లు మందపాటి వెంకటరెడ్డి చిలుకుర్తి కృష్ణ మూర్తులు ప్రారంభించారు. పై కేంద్రాల్లో ప్రారంభించిన కేంద్రాలకు రైతులు పండించిన ధాన్యానికి సన్న రకం కింటాకు రూ2320 రూపాయలు చొప్పున దొడ్డు రకం కింటాకు రూ2300 రూపాయలు చొప్పున ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. రైతులు మధ్య దళారుల బారిన పడకుండా వారు పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించుకునే విధంగా ప్రభుత్వం పై మద్దతు ధర ప్రకటించిందని కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్లు వెంకటరెడ్డి కృష్ణ మూర్తులు కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ లు వీరాస్వామి, వెంకటరత్నం సొసైటీ సిబ్బంది రైతులు హాజరైన వారిలో ఉన్నారు.



# ప్రయాణికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

కల్లూరు, ఏప్రిల్ 02, (ప్రభాతవార్త:



వేసవిలో ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కల్లూరు నూతన బస్టాండ్ లో ప్రభుత్వ అధికారి నవ్య కాంత్ ఆధ్వర్యంలో ఓ ఆర్ ఎస్ పాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులకు స్వాగతం కలిగించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఓ ఆర్ ఎస్ పాకెట్లు నిత్యం అందుబాటులో ఉంటాయని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురి అయినట్లయితే బస్టాండ్లో నిత్యం అందుబాటులో ఉండే ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉపయోగించుకుని ఉపశమనం పొందాలని ఆయన సూచించారు. ప్రతిరోజు మూడు నెలలపాటు ప్రయాణికులకు ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ బస్టాండ్ లో దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రాంతీయ వైద్యాధికారి నవ్యకాంత్ మాట్లాడుతూ కల్లూరు బస్టాండ్ నందు గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంటాయని, ప్రతి ఒక్కరూ వీటిని ఉపయోగించుకొని వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి, ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్, విబివో కిన్నెర ఆనందరావు, కంట్రోలర్స్ యంగల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# వైరాలో ఈనెల 13న టియుసిఐ జిల్లా మహాసభ

## - మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

సత్తుపల్లి ఏప్రిల్ 2 (ప్రభాతవార్త :




ఈ నెల 13న వైరా పట్టణకామిశెట్టి కల్యాణ మండపం లో (కామ్రేడ్ ఆడెపు రామారావు నగర్) జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీ యు సి ఐ) ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని మంగళవారం సత్తుపల్లిలో జేవియర్ ఓసీ, సమంతక్యాంపుగ్రూప్ మీటింగ్ , మున్సిపల్ వర్కర్స్ తో గ్రూప్ మీటింగ్ నిర్వహించి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టియుసిఐ సత్తుపల్లిఏరియా కమిటీ కార్యదర్శి అమర్లపూడి శరత్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన 400 మంది కార్మిక ప్రతినిధులు జిల్లాలో 7 ఏరియా కమిటీలు, 1సింగరేణి బొగ్గుబావి బ్రాంచి కమిటీ నుండి మహాసభలకు హాజరవుతున్నారని, ఉదయం 10 గంటలకు కార్మిక మహా ప్రదర్శన పట్టణంలో నిర్వహిస్తున్నామని, అనంతరం మహాసభ ప్రారంభించడం జరుగుతుందని ఆయన శరత్ తెలిపారు. గత మహాసభల నుంచి కార్మికుల యొక్క సమస్యలపై చర్చించి ఈ యొక్క మహాసభలలో భవిష్యత్ కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. దేశంలో రాష్ట్రంలో సంఘటిత సంఘటనంగా కార్మిక వరకు ఎదుర్కొన్న సమస్యలను సవాళ్లను టియుసిఐ ఎప్పటికి అధ్యయనం చేస్తే పోరాడుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు కార్మిక చట్టాల సవరణ ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటు కారణకు వ్యతిరేకంగా క్రమంలో కార్మికుల పక్షపాతక నిరంతరం పనిచేస్తుందని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం విద్యుత్ అంగన్వాడీ హమాలి మున్సిపల్ మధ్యాహ్న భోజనం ఆశ వర్కర్లు కేజీబీవీ భవన నిర్మాణం మిషన్ భగీరథ మోటార్ సింగరేణి గ్రామపంచాయతీ తదితర రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బాధ్యతగా వారి హక్కుల కోసం పోరాడుతుందని వారు ఈ క్రమంలోనే భవిష్యత్ కార్యాచరణ చర్చించడం జరుగుతుందని శరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కర్స్ పూచి రవి పుల్లారావు ,ప్రతాప్ ,పోతురాజు, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ కట్ల ప్రసాదు ,గేగా సురేష్, కనకయ్య, మల్లికార్జున రావు,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14 వరకు రాజీవ్ యువ స్కీమ్ కు దరఖాస్తు చేసుకోండి

## - కమిషనర్ నరసింహం

సత్తుపల్లి ఏప్రిల్ 2 (ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పించడానికి గాను రాజీవ్ యువ వికాస్ పథకం కింద ఈనెల 14వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవటానికి ప్రభుత్వం గడువు పెంచిందని సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ కే నరసింహం బుధవారం పత్రికలకు తెలిపారు. దరఖాస్తులను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈబీసీ క్రిస్టియన్ మైనారిటీ కులాలకు చెందిన యువత యువకులు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరాలలోపు వాళ్లు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవటానికి అర్హులని ఆయన అన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే యువత యువకులు మున్సిపల్ కార్యాలయంలో నాలుగు కౌంటర్లో ఏర్పాటు చేయడం జరిగిందని దరఖాస్తు తో పాటు పాస్పోర్టు ఆధార్ కార్డు రేషన్ కార్డు ఆదాయ ధ్రువీకరణ పత్రము కుల ధ్రువీకరణ పత్రము లతోపాటు దరఖాస్తులో ఏ యూనిట్ కావాలో అది స్పష్టంగా వ్రాయాలని కమిషనర్ నరసింహన్ తెలియజేస్తున్నారు.

## అంకితభావానికి మారుపేరు విజయలక్ష్మి



**కూసుమంచి, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త) :**

విధులపట్ల అంకితభావంతో ఉండి, ప్రభుత్వ ఉద్యోగిగా మండల, జిల్లా ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి విజయలక్ష్మి అని కూసుమంచి శివాలయం ఈవో కాముని శ్రీకాంత్ అన్నారు. బుధవారం కూసుమంచి శివాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి, ప్రస్తుతం భద్రాచలం డిప్యూటేషన్ పై వెళుతున్న విజయలక్ష్మికి శివాలయం ప్రాంగణంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ విజయలక్ష్మి అంకితభావానికి మారుపేరుగా తన కర్తవ్యం నిర్వర్తించారని కొనియాడారు. ఆమె చేసిన సేవలు మండల ప్రజలకు ఎప్పటికీ గుర్తుండి పోతాయన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు తానే సాటిగా ఉండేవారని, అప్పగించిన పని తూచా తప్పకుండా అమలు చేసేవారని ప్రశంసించారు. విజయలక్ష్మి ఎక్కడ ఉన్నా విధినిర్వహణలో ఉత్తమసేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విజయలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించి, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్న మోహన్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మాజీ వార్డు మెంబర్లు, గతంలో ఆలయ కమిటీలో పనిచేసిన సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి రైస్ మిల్లు యజమాని భారీ విరాళం

**- రూ.2లక్షలు కమిటీ సభ్యులకు అందజేత**

**- ఆలయ పునర్నిర్మాణానికి తనవంతుగా సహకారం**



**కూసుమంచి, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త) :**

మండలకేంద్రంలోని కూసుమంచి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయం నిర్మాణానికి స్థానిక శ్రీవెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్ యజమాని ఆర్థికసాయం అందజేశారు. కూసుమంచి గ్రామంలో భారీ వ్యయంతో రామాలయంను పునఃనిర్మాణం చేస్తుండగా, ఆలయ నిర్మాణానికి భక్తులు, వ్యాపారులు స్వచ్ఛందంగా విరాళాలు అందిస్తున్నారు. అందులో భాగంగానే కూసుమంచి గ్రామంలోని ఎస్బీఐ బ్యాంక్ వెనుక ఉన్న శ్రీ వెంకటేశ్వర బిన్నీ రైస్ మిల్ యజమాని, నేలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్ బోనగిరి రాజేష్ రామాలయం నిర్మాణానికి రూ.2లక్షలను విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీకి బుధవారం ఆ నగదును అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు చెన్నా మోహన్, బారి వీరభద్రంవెంకటమ్మ, బెల్లంకొండ వెంకన్న, నాగులు, వీరెల్లి వెంకటేశ్వర్లు, చంద్రయ్య, వీ వెంకన్న, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బలహీన పరచాలని చూసిన బలంగా నిలబడ్డాం..

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**

**- బిఆర్ఎస్, టిడిపి, సీపీఎం నుంచి ఆరు కుటుంబాల చేరిక**

**ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:**



ప్రత్యర్థులు సిపిఐ పార్టీ సభ్యులపై దాడులు , లూటీలు చేసి బలహీన పరచాలని ఎన్ని కుయుక్తులు పన్నినప్పటికీ ఎర్రజెండాలు రెపరెపలాడిస్తూ బలీయమైన శక్తిగా నిలబడ్డామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీకి చెందిన ఉగ్గా ధనుంజయ్, బిఆర్ఎస్ కు చెందిన పొన్నెకంటి రమేష్, నూనె ఉమేష్, సిపిఎం పార్టీకి చెందిన పొన్నెకంటి మురళి, బచ్చలకూరి వంశీ , వేర్పుల వీరు సిపిఐ పార్టీలో చేరారు. వీరికి దండి సురేష్ పార్టీ జెండాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దండి సురేష్ మాట్లాడారు... స్వాతంత్రం సిద్ధించిన తర్వాత ఏర్పడిన ఎన్నికల వ్యవస్థలో నాటి నుంచి నేటి వరకు ఎర్రజెండానే ఏదులాపురంలో రెపరెపలాడుతుంది అన్నారు. ఇందుకు ఇక్కడి యువత, పార్టీ కమిట్మెంట్ కుటుంబాల సహాయ సహకారంతోనే సాధ్యమైందన్నారు. అందుకు తగ్గట్టుగానే నిస్వార్థమైన నాయకత్వం, పరిణితి కలిగిన సైనికులు లాంటి కామ్రేడ్స్ తోడ్పాటుతో అభివృద్ధి పథంలో నడిపించుకుంటున్నట్లు తెలిపారు. ఎదులాపురానికి ఉన్న వన్నెను మరింత ఇనుమడింప చేసేలా నేటి యువత పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఐ ఏ ఎల్ జాతీయ సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి , మిదకంటి పెద్ద వెంకటరెడ్డి, దండి రంగారావు, వెంపటి సురేందర్, మామిడి శంకర్ రెడ్డి , ఘనపరపు వీరన్న, వెన్నం భాస్కర్ , ఘనపరపు నాగయ్య , మేళ్లచెరువు లాలయ్య , వెంపటి రాము, పొన్నెకంటి రామకృష్ణ, మేళ్లచెరువు రవి, అశోక్ రెడ్డి, లగిశెట్టి రమేష్, ఏఐవైఎఫ్ యువజన సంఘం నాయకులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, గణపరపు ఉపేందర్, మిరియాల నరుణ్ తేజ్, బుద్ధి రాధాకృష్ణ, మేళ్లచెరువు సురేష్, అక్కినపల్లి దేవయ్య మేళ్లచెరువు నరేష్ , గుండె శ్రవణ్ కుమార్(నానీ), మెళ్ళచెరువు రాజేష్, ఏపూరి పెద్ద గోపి, చిన్న గోపి, దండి రమేష్, పొన్నం ఉమేష్, రామకృష్ణ, రామిశెట్టి ప్రదీప్, రెబ్బగొండ్ల గోపి, గొట్టేముక్కల శ్రీహరి, మామిడాల కిరణ్, పొన్నెకంటి అఖిల్, ఏఐటీయూసీ నాయకులు మేళ్లచెరువు గురవయ్య, టేకుమట్ల శ్రీను , బద్దల లింగయ్య , మల్లయ్య ,పొన్నెకంటి చక్రవర్తి ,ఏర్పుల బాలు, టేకుమట్ల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిటీకి మౌలిక, శానిటేషన్ పనులకు నిధులు కేటాయించాలి

**ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:**



ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న బారుగూడెం మరియు శ్రీ సిటీ లో మౌలిక వసతులు మరియు శానిటేషన్ వీధి దీపాలుకు నిధులు మంజూరు చేయించాలని అలాగే మరమ్మతులు చేపియాలని ఉపాధి హామీ పనులకు బదులుగా మునిసిపాలిటీ పరిధిలో మహిళలకు 100 రోజుల పని దినములను కల్పించాలన్నారు. బార్గూడెం పంచాయతీ వరకు ఒకే వార్డు ఉంచాలని బారుగూడెం మాజీ సర్పంచ్ పల్లెర్ల పాండు బుధవారం రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి కి మరియు మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి రెడ్డి కి వినతి పత్రం సమర్పించడం జరిగినది.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్తః**



రైతాంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. రైతుల సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. అలాగే, డిసిఎంఎస్ ఆధ్వర్యంలో అనాసాగరం, కట్టుకాచారం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ధాన్యం మొదటి గ్రేడ్ రకంకు ధర రూ.2320లు, రెండవ గ్రేడ్ రకంకు ధర రూ.2300లు చెల్లిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు వంగవీటి నాగేశ్వరరావు, చిట్టూరి అచ్చయ్య, గుండా బ్రహ్మం, చిట్టెంశెట్టి వెంకటేష్, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, యెనికె జానకిరామయ్య, మన్నె నగేష్, మీసా నాగేశ ్వరరావు, గోవిందు, చిలకబత్తిన వీరబాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## రైలు క్రింద పడి పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్య..

**నేలకొండపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్తః**



**కానిస్టేబుల్ కృష్ణ (ఫైల్‌ఫోటో)**

నేలకొండపల్లి పోలీసు స్టేషన్ నందు పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బండి కృష్ణ (39) ఖమ్మం నగరం నందు మంగళవారం రైలు క్రింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెల్సింది. అదే రోజు సాయంత్రం ఖమం నగరంలో నివసిస్తున్న కానిస్టేబుల్ కృష్ణ తన ఇంటి వద్ద నుంచి బయటకు వెళ్ళి తిరిగి రాకపోవడంతో ఆంధోళన చెందిన కుటుంబ సభ్యులు కానిస్టేబుల్ కృష్ణ కోసం పలు చోట్ల వెతకగా ప్రయోజనం లేకపోయింది. చివరకు ట్రేన్ క్రింద పడి కృష్ణ ఆత్యహత్యకు పాల్పడి ఉంటాడని అనుమానిస్తున్నారు. పోలీస్ కానిస్టేబుల్ కృష్ణ ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

# యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

-మండల కార్యాలయాల్లో ఆన్ లైన్ దరఖాస్తుల నమోదుకు సహాయకుల ఏర్పాటు
- లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలి
- మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్ 02 , ప్రభాత వార్త :**
యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలోబుధవారం జిల్లా కలెక్టర్, రాజీవ్ యువ వికాసంపై అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..వివిధ కార్పొరేషన్ల క్రింద 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఓబిఎంఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ ను మంచి కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్ తో ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకునేందుకు సహకారం అందించాలని అన్నారు.గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ లపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఆధార్, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాలు మాత్రమే యాక్సెప్ట్ చేయడం జరుగుతుందని, లబ్దిదారులకు అర్హత ఉంటే తహసిల్దార్ ఫాస్ట్ ట్రాక్ లో అవసరమైన సర్టిఫికెట్ జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్దిదారులకు అవసరమైన బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలని అన్నారు. మనకు వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి ప్రాక్టికల్ గా నడిచే యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్దిదారులకు నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రజావాణి తరువాత సమావేశం నిర్వహించి దరఖాస్తుల స్క్రూటిని, చేపట్టాల్సిన చర్యల పై చర్చించాలని అన్నారు. సెక్టార్ స్పెసిఫిక్ యూనిట్ లను సంబంధిత అధికారులు తప్పనిసరిగా సర్టిపై చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 14 తర్వాత రాజీవ్ యువ వికాసం క్రింద వచ్చిన



దరఖాస్తులు, ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సరి చూసుకుని స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.మండల స్థాయిలో ధృవీకరించిన దరఖాస్తులలో కొంత శాతం జిల్లా స్థాయి అధికారులు మరొకసారి పర్యవేక్షి స్తారని కలెక్టర్ తెలిపారు. జూన్ నెల నాటికి యూనిట్ల గ్రౌండింగ్ కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం సంబంధిత లబ్ధిదారులు లేదా కుటుంబ సభ్యులు మాత్రమే దరఖాస్తు చేయాలని, ఇతరులు దరఖాస్తు చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పబ్లిక్ తో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో ఓపిక ఉన్న అధికారులను పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మీ ్ర, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, బ్యాంక్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు,

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## సైబర్ క్రైమ్ డిఎస్పి ఫణిందర్




**క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 2 ప్రభాతవార్త. :**
ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డి.ఎస్.పి, సి హెచ్ ఆర్ వి, ఫణిందర్ సూచించారు, బుధవారం నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ నకిలీ యాప్ల మూలంగా నగదు దోసుకుంటున్నారని వివరించారు, బెట్టింగ్ గేమ్ కు ముందుగా ప్రణాళిక బద్దంగా రూపొందించుకొని యూజర్ల గెలుపును ప్రోత్సహిస్తారని తెలిపారు, ఒకవేళ డబ్బు గెలిచినప్పటికీ ఉపసంహరించుకోవడానికి అనుమతించని మోసపూరిత నియమాలను విధించి డబ్బు విత్ డ్రా చేసుకోకుండా చేయడం జరుగుతుందన్నారు, వాట్సప్, ఇన్స్టాగ్రామ్, ఈమెయిల్, ఫేస్బుక్ నకిలీ ఖాతాలు సృష్టించు వాటి ద్వారా టిక్కెట్లు ఆఫర్లు తక్కువ విక్రయిస్తున్నట్లు నమ్మిస్తారని పేర్కొన్నారు, ముందుగా కొంత డబ్బు తీసుకొని నమ్మించి ఇంకొంత మొత్తం డబ్బు కడితేనే టిక్కెట్లుస్తామని లేకుంటే చివరికి బ్లాక్ మెయిల్ చేస్తారని గుర్తు చేశారు, నేరస్తులు కొన్ని సందర్భాల్లో అత్యవసరంగా డబ్బులు బదిలీ చేయాలని ఒత్తిడి చేస్తూ ఉన్నతమైన కంపెనీ సమాచారం పొందేందుకు ప్రయత్నిస్తారని సూచించారు, ఈ క్రమంలో ఆదాయ పన్ను శాఖ పోలీస్ ఇతర శాఖల అధికార సంస్థల ప్రతినిధిగా నటించి జరిమానాలు పేరుతో మోసం చేస్తారని వివరించారు, ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ రంజిత్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వర రావు డాక్టర్ సరిత అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు,

# కల్తీ... కల్తీ...

- హోటళ్ళు, రెస్టారెంట్లపై కరువైన అధికారులు నిఘా
- జోరుగా కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు
- ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు

**కొత్తగూడెం, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:**
కల్తీ... కల్తీ... ఇప్పుడు ఈ మాట వినపడని చోటు లేదని చెప్పక తప్పదు... ఎందుకంటే వ్యాపారస్తులు అక్రమంగా డబ్బులు సంపాదించడానికి... ప్రస్తుతం పెరిగిన ధరలకు సరుకులు తెచ్చి తక్కువ ధరలకు విక్రయిస్తే ఏం లాభం వస్తుందని అనుకుంటున్నారో ఏమో తెలియదు కానీ... నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ.. కల్తీ సామ్రాజ్యాన్ని పెంచి పోషిస్తున్నారు. ఆకలి వేసిన వారికి ఏది పెట్టినా తినేస్తారన్నట్లుగా... బయట దొరికే ఆహార పదార్థాలు, హోటళ్లలో ఉండే ఆహార పదార్థాలు అసలు ఎలా తయారు చేస్తారు... నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అని కూడా చూడకుండా ప్రజలు వాసన చూసి తినేస్తుంటారు... ఇదే అదునుగా భావించిన కొత్తగూడెంలోని హోటళ్ల, తోపుడు బండ్ల వ్యాపారస్తులు కల్తీ చేసి మరీ విక్రయాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా పాల్వంచలోని ఓ స్వీట్ షాపులో కేక్లో బొద్దిక రావడం, మురుకులు, అప్పడాలలో కీటకాలు అవశేషాలు ఉండటం పరిపాటిగా మారింది. అందుకే ఏం కొనాలన్నా, ఏం తినాలన్నా ప్రజలు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి...

కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు ప్రజల ఆరోగ్యాన్ని పీల్చి పిప్పి చేస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో త్రాగే మంచినీళ్ళు, పాలతో పాటు చివరకు ఐసముక్కలు తయారు చేసే వరకు కల్తీ వస్తువులను తయారు చేస్తూ అందిన కాడికి దోచుకోవడమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు. వీటిని నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం నిద్రమత్తులో జోగుతుందున్న ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా వేసవి సీజన్ ప్రారంభం కావడంతో శీతల పానీయాలు, పండ్ల రసాలు తయారు



చేసే కేంద్రాల వద్ద దర్జాగా కల్తీ పదార్థాలను వినియోగిస్తున్నా అటువైపు కన్నెత్తి చూసే నాథుడే కరువయ్యారు. దాబాల్లో రెస్టారెంట్లపై నిఘా లోపించడంతో కల్తీ నూనె ఇతర నిత్యావసర సరుకులను వినియోగిస్తున్నారు. యూరియాతో పాలు, ఇనుప రస పౌడర్తో టీపొడి, ఇటుకపొడితో కారం, బట్టల సోడాతో చెక్కర, మెటానిల్తో పసుపు పౌడర్, జంతువుల కొవ్వుతో వంట నూనెలు, నాసిరకం వస్తువులతో అల్లం, వెల్లుల్లి పేస్ట్ డూప్లికేట్ ఇంజన్ ఆయిల్స్ తో సర్వం నిత్యావసర సరుకులు కల్తీ అవుతున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్నా... కల్తీ సరుకుల తయారు చేసే అక్రమార్కులపై కొరడా ఝు లిపించాల్సిన సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో ఏది కల్తీనో, ఏది అసలిదో గుర్తుపట్టలేని తరహాలో నాణ్యత ప్రమాణాలు కలిగిన బ్రాండెడ్ సరుకులను తలపించే తరహాలో ప్యాకెట్లను తయారు చేసి కల్తీ వస్తువులను జోరుగా విక్రయిస్తున్నారు.

### నాణ్యత గాలికి....

నిప్పుల కొలిమిగా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో దాహార్తిని తీర్చుకోవడానికి ప్రజలు శీతన పానియాల కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. ఇక్కడే అసలు సమస్య, కల్తీ వ్యవహారాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఐస్ను తయారు చేయడానికి ఉపయోగించే నీరును సైతం శుభ్రం చేయకుండానే వినియోగిస్తున్నారు. పాచిపట్టిన పైపుల్లో నీరు, తుప్పు పట్టిన నీరు, యేండ్ల తరబడి నుంచి శుభ్రం చేయని యంత్రాల ద్వారా తయారు చేస్తున్న ఐస్, ఆరోగ్యపరంగా మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. అప్పటికప్పుడు కాస్తంత చల్లదనం నుంచి కానీ, దీర్ఘకాలికంగా అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. ఇంతటి ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నా ఐస్ కంపెనీలతో పాటు శీతల పానీయాలు, జ్యూస్లను తయారు చేసే సందర్భంలో కల్తీ పదార్థాలను కలుపుతూ కొంతమంది వ్యాపారస్తులు అందిన కాడికి ప్రజల నుంచి దోచుకుంటున్నారు. ఈ రోజు తయారు చేసిన జ్యూస్ మిగిలిపోతే దానిని ఫ్రిజ్లోనే ఉంచి మరుసటి రోజు అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. వాసన రాకుండా రసాయనాలు కూడా కలిపేస్తున్నట్లు ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇక మిర్చీ బండ్లు, పునుకులు, నూడిల్స్ పాయింట్ల వద్ద అసలు వారు ఏ నూనె వాడుతున్నారు,... వాడిన నూనెనే వాడుతున్నారా అనేది చూడాల్సిన అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

### అధికారుల ఉదాశీన

ప్రజారోగ్యం, ఆరోగ్య భద్రతపై దృష్టి సారించాల్సిన అధికార యంత్రాంగం ఉదాశీనంగా వ్యవహరిస్తుండడంతో కల్తీ పాల వ్యాపారం యాదాద్రి జిల్లాలో జోరుగా కొనసాగుతుంది. గతంలో అనేకచోట్ల కల్తీ పాలను అమ్ముతూ పట్టుబడిన వ్యక్తినే తిరిగి కల్తీపాలు తయారు చేస్తూ అడ్డంగా దొరికిపోతున్న సంఘటనలు జిల్లాలో తరుచూ చోటుచేసుకుంటూనే ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని భూధాన్పోచంపల్లి మండలం భీమనపల్లి, కనుముక్కల గ్రామంలో కల్తీపాలను తయారు చేస్తూ రెడ్ హ్యాండెడ్గా దొరికిపోయిన సంఘటనలు ఉన్నాయి. నిత్యం కల్తీ సరుకులను అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తూ అటు అందిన కాడికి జ బులకు చిల్లులు పెడుతూ, ఇటు అధికారులను బురిడి కొట్టిస్తున్న వ్యాపారస్తులపై ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే. అసలు కొత్తగూడెంలో ఆహార తనిఖీ అధికారులు ఉన్నారా లేరా..? ఉంటే వరుస సంఘటనలు జరుగుతున్నా కానీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, అసలు ఆహార తనిఖీ అధికారులు ఉంటే కల్తీలు జరిగే అవకాశం ఉండదు కదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ కొత్తగూడెంలోని అన్ని హోటళ్ల, తోపుడు బండ్లు, జ్యూస్ పాయింట్లు అన్నింటిని తనికీలు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.